సామాజిక, రాజకీయ పక్షపత్రిక

10 ఫిబ్రవరి 2018
పేజీలు : 36
వెల : 10/-

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల




# సంక్షేమం, సమగ్రాభివృద్ధికే పెద్దపీట

# G.NARAYANAMMA INSTITUTE OF TECHNOLOGY & SCIENCE FOR WOMEN

Estd: 1997

SPONSORED BY G. PULLA REDDY CHARITIES TRUST, HYDERABAD
AFFILIATED TO J N T U H & APPROVED BY A. I. C. T. E
AN ISO 9001: 2008 CERTIFIED INSTITUTION AND ACCREDITED BY NAAC

**Shaikpet, Hyderabad – 500 104.**
**Ph: 23565648/49. Fax: 040 23564187**
**Website: www.gnits.ac.in, email: principal@gnits.ac.in**

## COURSES OFFERED

1. Electronics & Communication Engg.,
2. Computer Science & Engg.,
3. Electrical & Electronics Engg.,
4. Information Technology
5. Electronics & Telematics Engg.,
6. M.Tech in Power Electronics & Electric Drives
7. M.Tech in Computer Science & Engineering
8. M.Tech in Digital Electronics & Communication Systems
9. M.Tech in Computer Networks & Information Security
10. M.Tech in Wireless & Mobile Communications





## OTHER INSTITUTIONS RUN BY THE TRUST

1. G.Pulla Reddy Engineering College, Kurnool.
2. G.Pulla Reddy College of Pharmacy, Mehdipatnam, Hyderabad.
3. G.Pulla Reddy Degree & PG College, Mehdipatnam, Hyderabad.
4. G.Pulla Reddy Junior College, Abids, Hyderabad.
5. G.Pulla Reddy High School, Mehdipatnam, Hyderabad.
6. G.Pulla Reddy Memorial School, Dislukhnagar, Hyderabad.
7. G.Pulla Reddy Government Polytechnic, Kurnool
8. G.Narayanamma High School, Mehdipatnam, Hyderabad
9. G.Narayanamma Hospital, Gokavaram, Atmakuru Taluk, Kurnool
10. G.Narayanamma Pulla Reddy Respite Home for Mentally Retarded Women, Kurnool.
11. Vignana Peetham (Orphanage), Kurnool
12. Samskruta Basha Prachara Samithi, Nampally Station Road, Hyderabad.
13. G.Pulla Reddy Dental College & Hospital at Kurnool

**P.Subba Reddy**
**CHAIRMAN**

**G.Raghava Reddy**
**TREASURER**

**Dr.K. Ramesh Reddy**
**PRINCIPAL**


కష్టాలను మరిచిపోవడం, రహస్యాలను దాచిపెట్టడం, అవకాశాలను సద్వినియోగపరచుకోవడం అనే మూడూ నిజంగా కష్టమైనవి. – చిలో






విద్యను దాచుకోవడం కన్నా పంచితే మరింత పెరుగుతుంది– మహాత్మా గాంధీ

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

సంపుటి:28 | సంచిక:06 | 10 ఫిబ్రవరి 2018


ఈ సంచికలో...


- సమన్యాయ బడ్జెట్‌తో సౌభాగ్య భారత్! ... 05
- బిజెపితోనే బీసీలకు న్యాయం ... 06
- దివ్యాంగుల చట్టం మోదీ ఘనతే ... 07
- అబద్ధాలతో కేసీఆర్ పాలన ... 08
- సంక్షేమం, సమగ్రాభివృద్ధికే పెద్దపీట ... 09
- రైతుకు అధిక మద్దతు ధరపై పట్టుదలతో ఉన్నాం ... 16
- మహిళలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, వడ్డీలేని రుణాలు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదు ... 18
- సంఘర్షణ ఫలితమే పురోగతి పశ్చిమ దోషం! ... 20
- కేంద్ర పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలి! ... 22
- మేఘాలయలో కమల వికాసం!!! ... 23
- 'గరిష్ట ప్రగతి కోసం భారీ లక్ష్యాలు' ... 24
- నారీ శక్తికి హద్దులు లేవు ... 26
- అడ్డం తిరిగిన 24గంటల ఉచిత విద్యుత్! ... 27
- కేంద్ర నిధులపై టీఆర్ఎస్ దుష్ప్రచారం ... 28
- టీఆర్ఎస్, కాంగ్రెస్‌లో ఓటమి భయం! ... 29
- అన్నదాత అవస్థలు కనపించవా..!? ... 30
- ఎన్నికలను బట్టి మా ప్రణాళికలు ఉండవు! ... 31
- టీఆర్ఎస్ ఎమ్మెల్యేలపైనా వేటు వేయాలి! ... 34


మీ వార్తలు, సంబంధిత ఫోటోలు (ఫోటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా) మెయిల్‌ద్వారా కూడా జనసందేశ్‌కు క్షణాల్లో పంపించవచ్చు. మీరు పంపవలసిన చిరునామా


(ఈ-మెయిల్): janasandesh@yahoo.co.in

janasandeshmag@gmail.com

Phone No :040 24650866



Editor, Printer & Publisher : **MANTHRI SRINIVASULU**
on behalf of Bharateeya Janata Party and
Printed at Kala Jyothi Process Pvt. Ltd., RTC 'X' Roads,
Hyderabad.
Published at: Dr.Shyam Prasad Mukharji Bhavan,
Opp: Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.


# సంపాదకీయం

## సమన్యాయ బడ్జెట్‌తో సౌభాగ్య భారత్!

సామాన్యులకు అండ నిలచి, ఆపన్నులను ఆదుకొంటూ, సంపన్నులను సంభాళించి సమన్యాయంతో ప్రగతి పథాన ప్రజలను నడిపించడమే సమర్థ ప్రభుత్వానికి ప్రమాణం. సామాన్యులకు ఆరోగ్య భద్రతను, అన్నదాతలకు ఆదాయ భద్రతను కల్పిస్తూ, ఆదాయ పన్నులో ఒకింత రాయితీని పెంచుతూ, పొదుపును ప్రోత్సహించడం ద్వారా పరిశ్రమల స్థాపనకు ఊతమిస్తూ ఈ ఫిబ్రవరిలో కేంద్ర విత్త మంత్రి అరుణ్ జైట్లీ ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ మోదీ ప్రభుత్వ సమర్థతను చాటి చెపుతోంది.

దీనదయాళ్‌జీ ప్రవచిత ఏకాత్మ మానవ దర్శనాన్ని మౌలిక సిద్ధాంతంగా స్వీకరించిన బిజెపి ప్రభుత్వం అంత్యోదయను అనుసరించడం పరిపాటి. సౌభాగ్య భారతావిష్కరణ క్రమంలో ఆరోగ్య భారత సాధన తొలిమెట్టు కదా! ప్రభుత్వ ఆసరాకు అర్హులైన పేదలకు ఆరోగ్య భద్రత కల్పించడాన్ని మోదీ ప్రభుత్వం ప్రథమ బాధ్యతగా ఎంచుకున్నది. ప్రపంచంలోకెల్లా అతిపెద్ద ఆరోగ్య బీమా పథకాన్ని ఈ ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకం కింద మధ్యతరగతి, ఉన్నత శ్రేణి ఆసుపత్రుల్లో చికిత్స పొందటానికి ఒక్కో కుటుంబానికి ఏటా ఐదు లక్షల వరకు బీమా ప్రయోజనం లభిస్తుంది. దేశవ్యాపితంగా సుమారు 10 కోట్ల కుటుంబాలు అంటే ఇంచుమించు 50 కోట్ల మంది ప్రజలు ఈ పథకం కింద లబ్ధి పొందుతాయని అంచనా.

ఆరోగ్య పరిరక్షణ లభ్యతను పెంచేందుకు నాణ్యమైన వైద్య విద్య కావాలి. వైద్యులు, రోగుల నిష్పత్తి మధ్య అంతరాన్ని తగ్గించాలి. దానికోసం దేశంలో ప్రస్తుతమున్న జిల్లా ఆసుపత్రుల స్థాయిని పెంచుతారు, కొత్తగా 24 ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రులను ఏర్పాటు చేస్తారు. దీనివల్ల ప్రతి రాష్ట్రంలోనూ మూడు పార్లమెంటరీ నియోజకవర్గాలకు కనీసం ఒక్కటి చొప్పున అయినా ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పడుతుంది.

దేశప్రజల ఆరోగ్యం తరువాత అన్నదాత సంక్షేమం ముఖ్యమైనది. దేశ ప్రజల ఆకలి బాధ తీర్చుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్న అన్నదాతల సమస్యకు పరిష్కారం చూపడం మలి ప్రాధాన్యతగా సంకల్పించిన ప్రభుత్వం అన్నదాతలపై దృష్టి నిలిపింది. వ్యవసాయ రుణాల లక్ష్యం రూ.11లక్షల కోట్లకు పెంచింది. సాగు వ్యయం కన్నా కనీసం ఒకటిన్నర రెట్లు అధికంగా పంటలకు కనీస మద్దతు ధరను స్థిరపర్చనున్నట్లు విత్తమంత్రి వెల్లడించారు. రబీ పంటలకు ఇప్పటికే వర్తింప చేసిన ఈ సూత్రాన్ని తాజాగా ఖరీఫ్ పంటలకూ ప్రకటించడంతో దాదాపు పంటలన్నింటికీ గిట్టుబాటు ధర కల్పించినట్లయింది. రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేయాలని సంకల్పించిన మోదీ ప్రభుత్వం గత రెండేళ్ళుగా వ్యవసాయ రంగానికి కేటాయింపులను పెంచుతూ వస్తోంది. వ్యవసాయాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి పరస్పరం ఒకదానితో మరొకటి ముడిపడిన వాస్తవాన్ని గుర్తెరిగి ఈ ప్రభుత్వం పల్లెసీమల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కోసం సుమారు రూ.22వేల కోట్లు కేటాయించింది. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు రూ.63,836 కోట్లు కేటాయించింది.

సంపన్నులకు, సామాన్యులకు మధ్య విభజన రేఖగా ఆదాయ పన్ను చెల్లింపు పరిమితిని ఎంచుకుంటే ఏ దేశంలో అయినా సామాన్యులే అధిక శాతం ఉంటారు. కనుక సామాన్యుల సంక్షేమానికి అన్నదాతకు భరోసా కల్పించడానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తేలుతున్న మోదీ ప్రభుత్వ బడ్జెట్ జనహిత బడ్జెట్ అని చెప్పక తప్పదు.

పేదలకు, రైతులకు ఒనగూడే ప్రయోజనాల్లో తమ వేలు పెట్టే అవకాశం లేదనే దుగ్ధతోనే తెలుగు పాలకులు ఈ ప్రజాహిత బడ్జెట్ పట్ల పెదవి విరుస్తున్నారని ప్రజలు అనుమానిస్తున్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమనే సూక్తిని వ్యక్తి స్థాయి నుండి జాతీయ స్థాయికి అనువదించుకుని, ఆరోగ్య భారతమే సౌభాగ్య భారతం అన్న స్ఫూర్తితో ప్రజారోగ్యానికి పెద్దపీట వేసి, అందరినీ కలుపుకొని, అందరూ కలిసి ముందుకు సాగాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ సమన్యాయ బడ్జెట్ సౌభాగ్య భారతావిష్కరణలో మైలురాయి కావాలి!

వర్తమానం

# బిజెపితోనే బీసీలకు న్యాయం

టీఆర్ఎస్ ప్రజావ్యతిరేక పాలనపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు బిజెపి తెలంగాణ ప్రజాచైతన్య యాత్రను ప్రారంభించింది. ఇందులో భాగంగా జనవరి 23న జహీరాబాద్, జనవరి 27న నల్గొండలో జరిగిన బీసీ సంగ్రామ సభలో రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ పాల్గొని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాటం నర్సింహా యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభల్లో ఓబీసీ నేతలు, స్థానిక నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డా॥ కె.లక్ష్మణ్ ప్రసంగిస్తూ.. తెలంగాణలో సామాజిక న్యాయం కేవలం బిజెపితోనే సాధ్యమని స్పష్టం చేశారు. బీసీలు విద్యా, సామాజిక, ఆర్థిక, రాజకీయంగా అభివృద్ధి చెందేందుకు బీసీ సబ్‌ప్లాన్ తెచ్చి వచ్చే బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

మతపరమైన రిజర్వేషన్లకు తావులేదన్న అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లింల అడుగులకు మడుగులొత్తుతూ.. ఓటుబ్యాంకు రాజకీయాలకు పాల్పడుతుందని మండిపడ్డారు. ముస్లింలకు 4 శాతం నుంచి 12 శాతం రిజర్వేషన్లిచ్చి బీసీలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లకు గండికొడుతూ వారి వాటాను కాజేసే కుట్ర జరుగుతోందని, దీనిపై ప్రశ్నించేందుకే ఈ బీసీ సంగ్రామమని డా॥ లక్ష్మణ్ స్పష్టం చేశారు. బీసీలకు అన్యాయం చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి






పంపించేందుకే బిజెపి నడుం బిగించిందని అన్నారు.

గతంలో కాంగ్రెస్ పాలకులు ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి తీవ్ర అన్యాయం చేశారని, ఇప్పుడు టీఆర్ఎస్ సైతం అదేవిధంగా బీసీలను అభివృద్ధికి నోచుకోకుండా చేస్తున్నారని విమర్శించారు. బీసీ-ఈ పేరిట ముస్లింలకు రిజర్వేషన్‌లు తేవడం వల్ల బీసీలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. పంచాయతీ, జెడ్పీటీసీ, మున్సిపల్ వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ-ఈ కోటాలో ముస్లింలు పోటీ చేస్తుంటే బీసీలకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. బీసీల వాటా ముస్లింలు తన్నుకుపోతుంటే సామాజిక న్యాయం ఎలా సాధ్యమని ప్రశ్నించారు.



బీసీల సమస్యలపై బీసీ ఎమ్మెల్యేలతో కలిసి సీఎంకు విన్నవిస్తే... మంత్రివర్గం ఉపసంఘం వేసి చర్చించారని, కానీ మంత్రివర్గ ఉపసంఘం ఏ చర్చించిందో తెలియదని అన్నారు. ఇంతవరకు ఆ నివేదికను ఎందుకు బయట పెట్టలేదని డా॥ లక్ష్మణ్ ప్రశ్నించారు. వచ్చే బడ్జెట్‌లో అయినా బీసీలకు న్యాయం జరిగేలా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

బీసీ విద్యార్థులకు దక్కాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ వారికి దక్కడం లేదని, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో బీసీ విద్యార్థులు అత్యధిక ఫీజులు కట్టలేక నష్టపోతున్నారని, దీంతో అనేకమంది బీసీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించలేకపోతున్నారని డాక్టర్ లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ ఇతర వృత్తి విద్యా కోర్సులు అభ్యసిస్తున్న బీసీ విద్యార్థులందరికీ పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

కుల వృత్తులు కనుమరుగై బీసీలు, వివిధ కుల వృత్తుల వారు అగమ్యగోచర పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కులాలకు అన్ని రంగాల్లో సముచిత వాటా దక్కేవరకు బిజెపి అలుపెరుగని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేందుకే బిజెపి నడుం బిగించిందని స్పష్టం చేశారు.

**-జనసందేశ్ ప్రతినిధి**



# దివ్యాంగుల చట్టం మోదీ ఘనతే

దివ్యాంగుల కోసం ప్రత్యేక చట్టం చేసిన ఘనత కచ్చితంగా మోదీ ప్రభుత్వానిదేనని కేంద్ర మంత్రి తావర్‌చంద్ గెహ్లోట్ స్పష్టం చేశారు. గతంలో దివ్యాంగుల కోసం ఆలోచించిన వారే లేరని, మొత్తం 21 కేటగిరీలను చట్టం పరిధిలోకి తెచ్చిన ఘనత బిజెపిదేనని అన్నారు. జనవరి 20న త్యాగరాయ గానసభలో నిర్వహించిన దివ్యాంగుల సమ్మేళనంలో కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి తావర్‌చంద్ గెహ్లోట్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

మోదీ ప్రభుత్వం వచ్చాక 3 శాతం ఉన్న దివ్యాంగుల రిజర్వేషన్లను 4 శాతానికి పెంచామన్నారు. విద్యాసంస్థల అడ్మిషన్లలో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ కేటాయించిందీ బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వమేనని తెలిపారు. రాష్ట్రాల్లో కూడా దివ్యాంగుల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణలోనూ దివ్యాంగుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. దివ్యాంగులకు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో 6 శాతం రిజర్వేషన్ అమలవుతుందని, తెలంగాణలోనూ అలా ఇస్తే బాగుంటుందని సూచించారు. జిల్లా స్థాయిలో కాకుండా దేశం మొత్తం చెల్లుబాటయ్యేలా వికలాంగులకు గుర్తింపు కార్డులను ఇచ్చేలా త్వరలోనే నిర్ణయం తీసకుంటామన్నారు. 8 వికలాంగుల సంస్థలను మరింత పటిష్టం చేస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లను మరింత పెంచుతున్నామని కేంద్రమంత్రి తావర్‌చంద్ గెహ్లోట్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ ప్రసంగిస్తూ... రాష్ట్రంలో దివ్యాంగుల కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క పాఠశాలను కూడా నెలకొల్పలేదని దుయ్యబట్టారు. 10 లక్షల మంది దివ్యాంగులు ఉంటే కేవలం 4 లక్షల మందికి మాత్రమే సర్టిఫికెట్ ఇచ్చారని విమర్శించారు.

ప్రధాని నరేంద్రమోదీ దివ్యాంగుల హక్కుల కోసం మంచి చట్టాన్ని తీసుకొచ్చారని, అది ఇంకా తెలంగాణలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. 2016లో దివ్యాంగుల చట్టం తెస్తే ఇంతవరకు తెలంగాణ ప్రభుత్వం దాన్ని అమలు చేయడం లేదని విమర్శించారు. దివ్యాంగుల చట్టంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో వికలాంగుల సమస్యలపై మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోనూ దివ్యాంగులకు అన్ని విధాలా సహాయం చేయగలిగేలా చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో దివ్యాంగుల కోసం ఒక్క పాఠశాలను కూడా నెలకొల్పలేదని మండిపడ్డారు. దివ్యాంగుల కోసం ఒక పాఠశాలను స్థాపించడానికీ ఎందుకు మనస్సు రావడం లేదని తెలంగాణ విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరిని డాక్టర్ లక్ష్మన్ ప్రశ్నించారు. స్వావలంబన పథకంలో భాగంగా కేంద్రం దివ్యాంగులకు బీమా పథకాన్ని ప్రవేశ పెట్టిందని, 90 శాతం కేంద్రమే భరిస్తోందని, మిగతా 10 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించాలని తెలిపారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఆ 10 శాతాన్ని కూడా చెల్లించేందుకు ముందుకు రావడం లేదన్నారు. వికలాంగుల శాఖను మహిళా, శిశుసంక్షేమ శాఖలో కొనసాగించడం వల్ల దివ్యాంగులకు న్యాయం జరగడం లేదని వాపోయారు. తక్షణమే వికలాంగులకు ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేసి విధివిధానాలు రూపొందించాలని డాక్టర్ లక్ష్మన్ డిమాండ్ చేశారు.

మెట్రోరైల్‌లో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు బిజెపి అండగా ఉంటుందని, కేంద్రం నుంచి వచ్చే పథకాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. త్వరలోనే వికలాంగుల హక్కుల సాధనకై భారీ ఎత్తున బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా దివ్యాంగుల చట్టం తెలుగు పుస్తకం, డైరీ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాములు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి పాపారావు, శ్రీశైలం, కొల్లి నాగేశ్వరరావు, చొక్కారావు, జగన్, దివ్యాంగుల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో పాటు పెద్ద సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

–జనసందేశ్ ప్రతినిధి

వర్తమానం




# అబద్ధాలతో కేసీఆర్ పాలన

సీఎం కేసీఆర్ అసమర్థత, చేతకానితనంతో తెలంగాణలో వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు విమర్శించారు. జనవరి 27న కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో జరిగిన 'రైతు పంచాయితీ'లో పాల్గొన్న మురళీధర్ రావు టీఆర్ఎస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కోటి ఎకరాలకు సాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్ దానిని అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. అబద్ధాలతో ముఖ్యమంత్రి పాలన చేస్తున్నారని, ఇలాంటి వ్యక్తిని ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కోటి ఎకరాలకు సాగు నీటిని అందిస్తానని చెప్పిన కేసీఆర్ మూడున్నర ఏళ్లు గడిచినా ఒక్క ఎకరానికి సైతం నీరు అందించలేదని దుయ్యబట్టారు.

టీఆర్ఎస్ పాలనలో గుట్టలు, ఇసుక మాయమవుతుందని మండిపడ్డారు. కరీంనగర్ జిల్లాలో ఉన్న గ్రానైట్ సంపదను కొల్లగొడుతూ కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారే తప్ప రైతులు, ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. కేంద్రం నుంచి వచ్చిన వివిధ పథకాలకు ఎలాంటి ప్రచారం చేయడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కంపెనీ ఖాళీ అవుతుందని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం అత్యధిక రాష్ట్రాల్లో బిజెపి పాలన సాగుతుందని, త్వరలో తెలంగాణలోనూ బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి పొల్సాని సుగుణాకర్‌రావు మాట్లాడుతూ మానేరు వాగు పరివాహక ప్రాంతాల ప్రజలు నీరు లేక అల్లాడుతున్నారని వాపోయారు. మానేరు నదిలో ఆనకట్టలు నిర్మించి నీటిని అందించాలని కోరారు. బిజెపి జాతీయ నాయకుడు హృదయ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ దేశంలో అతి పెద్ద పార్టీగా బిజెపి కొనసాగుతుందని, తెలంగాణలో సైతం పార్టీని బలోపేతం చేసి అధికారంలోకి రావాలని కార్యకర్తలకు ఉద్బోధించారు. బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్‌లో ఎలాంటి అనుభవం లేని వ్యక్తులు ఎంపీ, ఎమ్మెల్యేలు అయ్యారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు గోలి మధుసూదన్ రెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి వెంకటరెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి గడ్డం నాగరాజు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఏలేటి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

–జనసందేశ్ ప్రతినిధి



జనవరి 24న హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి సందర్శించిన బిజెపి తెలంగాణ స్వచ్ఛభారత్ కమిటీ



నేను, నా దేశం – ఈ రెంటిలో నా దేశమే నాకు ముఖ్యమైనది. – డా॥ బి.ఆర్.అంబేద్కర్

# సంక్షేమం, సమగ్రాభివృద్ధికే పెద్దపీట

| మొత్తం బడ్జెట్: రూ.24.42 లక్షల కోట్లు | |
|---|---|
| రెవెన్యూ వసూళ్లు | మూలధన వసూళ్లు |
| రూ.17.25 లక్షల కోట్లు | రూ.7.16 లక్షల కోట్లు |

BUDGET 2018

ముఖచిత్ర కథనం

• భువన




మరో ఏడాదిలో ఎన్నికలున్నాయంటే బడ్జెట్ ఎలా ఉంటుంది..? సంస్కరణలను అటకెక్కించి ఓట్లు గుంజడమే లక్ష్యంగా లెక్కలు కడతారు. ఈసారీ అందుకు భిన్నంగా ఉండదనుకున్నారు విశ్లేషకులు. కానీ బడ్జెట్ ప్రకటించేది ఎన్నికల కోసం కాదు.. దేశం కోసం.. 130 కోట్ల భారతీయుల కోసమని చేతల్లో చూపించారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. అందుకనుగుణంగానే ఫిబ్రవరి 1న భారత పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ ప్రసంగం సాగింది. ఎన్నికలున్నాయని సంస్కరణల పథం వీడలేదు.. అలాగని సంక్షేమాన్నీ పక్కకు పెట్టలేదు.. కఠిన నిర్ణయాలకూ వెరవలేదు.. 2022 నాటికి నవ భారత నిర్మాణం సాకారం దిశగా చారిత్రాత్మక బడ్జెట్ రూపొందించారు.

సగం జనాభాకు జీవనోపాధిగా ఉన్న వ్యవసాయరంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ.. రైతును ఆదుకునేందుకు వ్యవసాయ రుణాలను 11 లక్షల కోట్ల రూపాయలకు పెంచారు. పేదోడికే కాదు మధ్యతరగతికి సైతం దూరమవుతోన్న నాణ్యమైన కార్పొరేట్ వైద్యాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారు. నామమాత్రపు రూ.330 ప్రీమియంతో 5 లక్షల రూపాయల ఆరోగ్య బీమాను ప్రవేశపెట్టారు.


విద్య, ఉద్యోగ కల్పన, జీవన ప్రమాణాలు.. రోడ్లు, రైల్వేలు, రక్షణ రంగం.. మహిళలు, సీనియర్ సిటిజన్లు, యువకులు.. ఇలా అన్ని అంశాలకు, అన్ని రంగాలకు, అన్ని వర్గాలకు సమపాళ్లలో పద్దులు పంచారు. ఎన్నికల బడ్జెట్‌లో తాయిలాలు, ప్రలోభాలు, ఓట్ల ఆకర్షణ మంత్రాలకు కాకుండా సంక్షేమం, సమగ్రాభివృద్ధికే మోదీ ప్రభుత్వం జై కొట్టింది.

## బడ్జెట్ 2018-19

### రూపాయి రాక




### రూపాయి పోక



BUDGET 2018

# వ్యవసాయానికి ఆపన్న హస్తం

గిట్టుబాటు ధరల్లేక అల్లాడుతున్న రైతులకు ఈ బడ్జెట్ ఉపశమనం కలిగించింది. ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరను సాగు వ్యయం కన్నా కనీసం ఒకటిన్నర రెట్లు అధికంగా స్థిరపర్చనున్నట్లు అరుణ్ జైట్లీ వెల్లడించారు. రబీ పంటలకు ఇప్పటికే వర్తింప చేసిన ఈ సూత్రాన్ని తాజాగా ఖరీఫ్ పంటలకూ ప్రకటించడంతో దాదాపు పంటలన్నింటికీ గిట్టుబాటు ధర కల్పించినట్లయింది. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న మోదీ ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించే దిశగా ఇది కీలక ముందడుగు. సమస్యల సుడి నుంచి వ్యవసాయ రంగాన్ని ఒడ్డున పడేయడానికి ఇంకా పలు చర్యలను ప్రభుత్వం ప్రకటించింది.

- వ్యవసాయ రుణాల లక్ష్యం రూ. 11లక్షల కోట్లకు పెంపు.
- త్వరగా పాడయిపోయే బంగాళదుంప (ఆలూ), టమాటా, ఉల్లి వంటి పంటల ధరల్లో అనూహ్య హెచ్చు తగ్గుల సమస్య పరిష్కారానికి 'ఆపరేషన్ గ్రీన్స్' పేరుతో రూ. 500 కోట్ల కేటాయింపు.



- కౌలు రైతులకు రుణ సౌకర్యం లభించేందుకు వీలుగా తగిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయనున్న నీతి ఆయోగ్.
- ఔషధ, సుగంధ మొక్కల వ్యవస్థీకృత సాగుకు, సంబంధిత పరిశ్రమకు రూ. 200 కోట్ల కేటాయింపు.
- వినియోగదారులకు రైతులు నేరుగా విక్రయించుకోవడానికి, టోకు కొనుగోళ్లకు వీలుగా 22వేల గ్రామీణ సంతలు.. గ్రామీణ

# ఆరోగ్యమే మహాభాగ్యం

పేదల కోసం ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకాన్ని మోదీ ప్రభుత్వం ప్రకటించింది. 10 కోట్ల కుటుంబాలకు అంటే 50 కోట్ల మందికి దీనివల్ల ప్రయోజనం కలుగుతుంది. ఆసుపత్రుల్లో చికిత్సల కోసం ఆస్తులను తెగనమ్ముకోవాల్సిన పరిస్థితిని నివారించడమే దీని ఉద్దేశం. ఆరోగ్య భారత్‌తోనే సుభిక్ష భారత్ సాధ్యమన్న స్ఫూర్తికి అనుగుణంగా ఈ రంగానికి కేటాయింపులను పెంచింది.

- 'ఆయుష్మాన్ భారత్' కింద రెండు ప్రధాన పథకాలు
- మొదటిది.. జాతీయ ఆరోగ్య పరిరక్షణ పథకం (ఎన్‌హెచ్‌పీఎస్). దీనికింద మధ్యస్థాయి, ఉన్నతస్థాయి ఆసుపత్రిల్లో చేరి, చికిత్స పొందడానికి కుటుంబానికి ఏడాదికి రూ. 5లక్షల వరకూ కవరేజీ లభిస్తుంది. 50 కోట్ల మంది లబ్ధి పొందుతారని అంచనా. ప్రపంచంలో ప్రభుత్వ నిధులతో నడిచే ఆరోగ్య పథకాల్లో ఇదే అతిపెద్దది.
- రెండో పథకం.. ఆరోగ్య, వెల్‌నెస్ కేంద్రాల ఏర్పాటు. భారత ఆరోగ్య వ్యవస్థకు ఈ కేంద్రాలే పునాది అని జాతీయ ఆరోగ్య విధానం-2017 చెబుతోంది. అందువల్ల ఈ విధానానికి రూ. 1200 కోట్ల కేటాయింపు. ఈ సొమ్ము.. 1.5 లక్షల ఆరోగ్య, వెల్‌నెస్ కేంద్రాలకు అందుతుంది.
- ఈ కేంద్రాలు అంటువ్యాధులు కాని రోగాలు, ప్రసూతి, శిశు ఆరోగ్య పరిరక్షణ సేవలు సహా సమగ్ర ఆరోగ్య పరిరక్షణను అందిస్తాయి. అవసరమైన ఔషధాలు, రోగ నిర్ధారణ సేవలనూ అక్కడ పొందొచ్చు.
- కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద ఈ కేంద్రాలను దత్తత తీసుకోవాలని ప్రైవేటు సంస్థలు, దాతృత్వ సంస్థలకు విజ్ఞప్తి.
- ప్రాథమిక, మధ్యస్థాయి, ఉన్నతస్థాయి ఆరోగ్య పరిరక్షణలో సమూల



చర్యలు తీసుకోవడం ఈ రెండు పథకాల ఉద్దేశం. వీటి వల్ల నవ భారత్-2022 ఆవిష్కృతమవుతుంది. ఉత్పాదకత, స్వస్థతను ఇవి పెంచుతాయి. వేతన నష్టాన్ని నివారిస్తాయి. పేదరికంలోకి జారిపోకుండా చూస్తాయి. లక్షల ఉద్యోగాలను సృష్టిస్తాయి. సార్వత్రిక ఆరోగ్య కవరేజీ లక్ష్యం దిశగా ప్రభుత్వం క్రమంగా అడుగులు వేస్తోంది.

- నాణ్యమైన వైద్య విద్య, ఆరోగ్య పరిరక్షణ లభ్యతను పెంచేందుకు.. దేశంలో ప్రస్తుతమున్న జిల్లా ఆసుపత్రుల స్థాయిని పెంచడం ద్వారా కొత్తగా 24 ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రులను ఏర్పాటు చేస్తారు.
- దీనివల్ల ప్రతి రాష్ట్రంలోనూ మూడు పార్లమెంటరీ నియోజకవర్గాలకు కనీసం ఒక్కటి చొప్పునైనా ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పడుతుంది.
- క్షయ వ్యాధిగ్రస్థులందరికీ చికిత్స కాలంలో నెలకు రూ. 500 చొప్పున అందిస్తారు. ఇందుకోసం బడ్జెట్‌లో రూ. 600 కోట్లు కేటాయించారు.



మహాద్భుతాలను సాధించడానికి దృఢ నమ్మకం మూలం. - స్వామి వివేకానంద

## బిందుసేద్యానికి రూ.4 వేల కోట్లు

సాగునీటిని పొదుపుగా వాడుతూ పంటల ఉత్పాదకత పెంచేందుకు రూ.4 వేల కోట్లను కేంద్రం ప్రకటించింది. దేశవ్యాప్తంగా 40 లక్షల ఎకరాల్లో బిందు సేద్యం పరికరాల ఏర్పాటుకు నిధులు వెచ్చిస్తారు. ప్రధానమంత్రి కృషి సంచయి యోజన(పీఎంకేఎస్‌వై) పథకంలో ఈ నిధులు కేటాయించింది.



వ్యవసాయ మార్కెట్లు(గ్రామ్స్)గా అభివృద్ధి.

☞ గ్రామ్స్, 585 మార్కెట్ కమిటీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.2000 కోట్లతో నిధి ఏర్పాటు. మార్కెట్ కమిటీల నిబంధనల నుంచి గ్రామ్స్‌కు మినహాయింపు.

☞ మత్స్య, పాడి రైతుల పెట్టుబడి అవసరాలు తీర్చడానికి కిసాన్ క్రెడిట్ కార్డుల సౌకర్యం. వీరికీ వడ్డీ రాయితీ ప్రయోజనం. ఈ రెండు రంగాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.10వేల కోట్లు.

☞ వెదురు రంగాన్ని సమగ్రంగా ప్రోత్సహించేందుకు రూ.1290 కోట్లతో పునర్వ్యవస్థీకరించిన జాతీయ వెదురు కార్యక్రమం ప్రారంభం. అటవీయేతర భూముల్లో పెంచే వెదురుకు చెట్ల నిర్వచనం నుంచి మినహాయింపు.

☞ పెద్ద క్లస్టర్లలో సేంద్రియ సాగు చేసే ఫార్మర్ ప్రొడ్యూసర్ సంస్థ(ఎఫ్‌పీఓ)లు, గ్రామీణ ప్రొడ్యూసర్ సంస్థ(వీపీఓ)లకు ప్రోత్సాహం.

☞ జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం కింద మహిళా స్వయం సహాయక సంఘాలు కూడా సేంద్రియ సాగు చేసేలా ప్రోత్సాహం.

☞ పరిమళ ద్రవ్యాలు, సుగంధ నూనెలు, సంబంధిత ఇతర ఉత్పత్తులు తయారు చేసే చిన్న, కుటీర పరిశ్రమలకు సహాయం.

☞ వాయు కాలుష్యంతో సతమతమవుతున్న హరియాణ, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, ఢిల్లీకి తోడ్పాటునందించడానికి, పంట వ్యర్థాల సమస్య పరిష్కారం కోసం అవసరమయ్యే యంత్రాలను రాయితీపై అందించడానికి ప్రత్యేక పథకం.

# విద్యుత్ వెలుగులు

ప్రతి ఇంటినీ విద్యుత్ వెలుగులతో నింపే ప్రతిష్ఠాత్మక పథకాలకు బడ్జెట్‌లో పెద్దపీట వేశారు. దీంతో విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశముంది. మరోవైపు రైతుల నుంచి సౌరశక్తి మిగులు విద్యుత్ కొనుగోలు ప్రతిపాదన ఉత్పత్తి పెరిగేందుకూ తోడ్పడనుంది. ఫలితంగా



రైతుల జీవన ప్రమాణాలూ మెరుగుపడనున్నాయి.

- నాలుగు కోట్ల గ్రామీణ, పట్టణ పేదల ఇళ్లకు ఉచిత విద్యుత్ పంపిణీయే లక్ష్యంగా ప్రవేశపెట్టిన సౌభాగ్య యోజనకు కేంద్రం రూ.16,000 కోట్లు కేటాయించింది.
- గ్రామీణ విద్యుదీకరణకు ప్రవేశపెట్టిన దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ గ్రామజ్యోతి యోజన (డీయూజీజేవై)కు రూ.3,800 కోట్లు ప్రకటించింది.
- పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ పంపిణీ వ్యవస్థకు ఊపిరిలూదే సమీకృత విద్యుత్ అభివృద్ధి పథకం (ఐపీడీఎస్)కూ రూ.4,900 కోట్లు కేటాయించింది.
- మరోవైపు పవన, సౌర, హరిత ఇంధన నడవా ప్రాజెక్టుకూ రూ.4,200 కోట్లు ప్రకటించింది.

## సౌర విద్యుత్‌కు భరోసా



సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. రైతులు పొలాల్లో బిగించుకుంటున్న సౌర ఫలకాల ద్వారా ఉత్పత్తయ్యే అదనపు విద్యుత్తును కొనుగోలు చేస్తామని కేంద్రం భరోసా ఇచ్చింది. విద్యుత్ పంపిణీ సంస్థలు ఈ అదనపు విద్యుత్‌ను కొనుగోలుచేసేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేసేలా చూస్తామని వివరించింది. లేనిపక్షంలో మిగులు విద్యుత్‌ను సముచిత ధరలో కొనేలా సంస్థలకు లైసెన్సులు ఇప్పిస్తామని స్పష్టం చేసింది. మరోవైపు సౌర ఘటాలు, ఫలకాలపై ఉపయోగించే గాజుపై ఉన్న ఐదు శాతం దిగుమతి సుంకాన్నీ రద్దు చేస్తామని హామీ ఇచ్చింది.

# వృద్ధి పట్టాలపై రైల్వేలు

**రైల్వే బడ్జెట్ : రూ. 1,46,500 కోట్లు**

- 18 వేల కిలోమీటర్ల మేర రెండు, మూడు, నాలుగు లైన్ల మార్గాల ఏర్పాటు.
- 5 వేల కిలోమీటర్ల మేర గేజ్ మార్పు. ఇది పూర్తయితే, రైల్వే నెట్‌వర్క్ మొత్తం దాదాపు బ్రాడ్‌గేజ్‌గా రూపాంతరం.
- భద్రతా చర్యల్లో భాగంగా అన్ని స్టేషన్లు, రైళ్లలో సీసీటీవీలను ఏర్పాటు చేస్తారు. ఆయా చోట్ల క్రమంగా వై-ఫై సదుపాయాన్నీ అందుబాటులోకి తెస్తారు.
- భారతీయ రైల్వేస్టేషన్ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యాన 600 ప్రధాన స్టేషన్లను పునరాభివృద్ధి చేస్తారు.
- నిత్యం 25 వేల మంది రాకపోకలు సాగించే స్టేషన్లన్నింటిలో ఎస్కలేటర్లను అందుబాటులోకి తెస్తారు.
- పెరంబూర్‌లోని కోచ్‌ల తయారీ పరిశ్రమలో ప్రస్తుతం అత్యాధునిక, ప్రపంచ స్థాయి వసతులతో కూడిన బోగీలు సిద్ధమవుతున్నాయి. వీటిని 2018-19లో పట్టాలెక్కిస్తారు.
- 2017-18 లక్ష్యం మేరకు 4,000 కి.మీ రైల్వేమార్గం విద్యుదీకరణ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. ఇది పూర్తయితే ఏటా రూ.10 వేల కోట్లు ఆదా.
- తూర్పు, పశ్చిమ సరకు రవాణా కారిడార్లలో పనులు శరవేగంగా సాగుతున్నాయి. 2018-19లో 12,000 వ్యాగన్లు, 5,160 కోచ్‌లు, రమారమి 700 ఇంజిన్లను ఉత్పత్తి చేస్తారు. ప్రైవేటు సంస్థల తోడ్పాటుతో గూడ్స్‌షెడ్ల వద్ద మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కార్యాచరణ.
- సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్ల వ్యవస్థ సమగ్ర పరిశీలనకు రూ.2,025 కోట్లు కేటాయింపు.
- భద్రతకు సంబంధించి 'రాష్ట్రీయ రైల్ సంరక్ష కోష్ (ఆర్ఆర్ఎస్‌కే)' నిధి సహా 2018-19లో రూ. 73,065 కోట్లు ఖర్చు పెట్టనున్నారు. 2017-18 సవరించిన అంచనాల్లో ఇది రూ. 68,725 కోట్లుగా ఉంది. ఇందులో ఆర్ఆర్ఎస్‌కేకు వివిధ మార్గాల్లో రూ.20 వేల కోట్లు సమకూరుస్తారు.
- 2017-18లో 3,600 కి.మీ ట్రాక్ ఆధునీకరణకు రూ.9,305 కోట్లు ఖర్చుపెట్టగా ఈసారి రూ.11,450 కోట్లతో 3,900 కి.మీ.ల పునరుద్ధరణ లక్ష్యం.
- ముంబయి సబర్బన్ రైల్వేల విస్తరణలో భాగంగా 90 కిలోమీటర్ల మేర మార్గం రూ.11 వేల కోట్లతో డబ్లింగ్.
- ముంబయిలో లోకల్ రైల్వే నెట్‌వర్క్ విస్తరణలో భాగంగా రూ.40 వేల కోట్లతో 150 కిలోమీటర్ల కొత్త సబర్బన్ వ్యవస్థ
- బెంగళూరులో రూ.17 వేల కోట్లతో 160 కిలోమీటర్ల సబర్బన్ నెట్‌వర్క్
- గుజరాత్‌లోని వడోదరలో రైల్వే యూనివర్సిటీ




- 2018-19లో రైల్వే ఆదాయం రూ.2,01,090 కోట్లకు చేరుతుందని లెక్కించారు. ఇది గతేడాది కంటే 7 శాతం అధికం.
- 2017-18లో 96 శాతంగా ఉన్న నిర్వహణ నిష్పత్తి (ఆపరేటింగ్ రేషియో)ని ఈసారి 92.8 శాతానికి తగ్గించాలన్నది లక్ష్యం. దీనివల్ల రూ. 12,990 కోట్లు ఆదా అవుతుందని అంచనా.
- సరకు రవాణా లక్ష్యం 51 మిలియన్ టన్నులు. ప్రయాణికుల రవాణా ద్వారా రూ.52 వేల కోట్లు, సరకు రవాణా ద్వారా రూ.1,21,950 కోట్ల ఆదాయం ఆర్జించాలన్నది లక్ష్యం.
- 2017-18లో సవరించిన అంచనాల మేరకు వ్యాగన్ల ఉత్పత్తి 7,120 కాగా ఈసారి 68.5 శాతం వృద్ధితో 12,000 వ్యాగన్లకు లక్ష్యం నిర్దేశించారు.
- మొత్తం రెవెన్యూ వ్యయం 2018-19లో రూ.1,88,100 కోట్లకు చేరనుంది. ఇది గతం కంటే 4 శాతం అధికం. ఇందులో అత్యధికంగా రూ.1,38,000 కోట్లు సాధారణ పనుల కోసమే ఖర్చు కానుంది. పింఛను ఫండ్‌కు రూ. 47,500 కోట్లు వెళ్లనుంది.

## నిధుల సమస్యే లేదు..



రైల్వేశాఖలో నిధులు అనేది సమస్యే కాదు. అన్ని రైళ్లలోని అన్ని పెట్టెల్లో సీసీటీవీ కెమెరాలు, వైఫై ఏర్పాటు చేయాలన్నదే నా లక్ష్యం. ప్రతిచోటా సాంకేతిక వినియోగంపై దృష్టి పెట్టాం. ప్రయాణికులకు భద్రత అందిస్తాం.


**- పీయూష్ గోయల్, కేంద్ర రైల్వే శాఖ మంత్రి**

- రైల్వే కేటాయింపుల్లో రూ.53,060 కోట్లను కేంద్రం బడ్జెట్ ద్వారా సమకూర్చుతుంది.
- అంతర్గత వనరుల రూపంలో రూ.11,500 కోట్లు, ఐఆర్ఎఫ్‌సీ ద్వారా రూ.25,500 కోట్లు, ఎల్ఐసీ నుంచి రూ.26,440 కోట్లు, ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య పెట్టుబడుల రూపేణా రూ.27,000 కోట్లు సమీకరిస్తుంది.
- యూపీఏ ప్రభుత్వం చివరిసారిగా 2013-14లో కేటాయించిన రైల్వేబడ్జెట్ కంటే ప్రస్తుతం రూ.92,511 కోట్లు అధికం!



"సామాన్యులు హాయిగా జీవించడంపై ఈ బడ్జెట్ దృష్టి పెట్టింది. రైతులు, వ్యాపారులు మొదలైనవారందరికీ సానుకూలంగా ఉంది. ఉపాధి అవకాశాలు ఇబ్బడిముబ్బడిగా పెరుగుతాయి. నవ భారతాన్ని బలోపేతం చేస్తుంది. గ్రామీణ భారతానికి నూతన అవకాశాలు వస్తాయి."

**-ప్రధానమంత్రి నరేంద్ర మోదీ**



"2022 నాటికి నవ భారత్‌ను సాకారం చేయడంలో ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉపకరిస్తుంది. ఇది ప్రజల బడ్జెట్. దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తుంది. గ్రామీణ, వ్యవసాయ రంగాలకు రికార్డు స్థాయిలో నిధులు కేటాయించారు."

**-బిజెపి జాతీయాధ్యక్షుడు అమిత్ షా**




**కేటాయింపులు: రూ.1,21,961.32 కోట్లు**

# మహిళకు వందనం

- మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని జాతీయ పౌష్టికత మిషన్(ఎన్ఎన్ఎం)కు కేటాయింపులు ఏకంగా మూడు రెట్లు పెంపు. రూ.3వేల కోట్ల నిధుల కేటాయింపు. గతేడాది ఈ మొత్తం రూ.950 కోట్లు.
- రక్తహీనత, శిశువుల్లో బరువు లోపం, పోషకాహార లోపాల తగ్గింపునకు ఎన్ఎన్ఎం కృషి.
- 'బేటీ బచావో-బేటీ పఢావో' పథకానికి రూ.280 కోట్లు. 2017-18కి సవరించిన బడ్జెట్ అంచనాల మొత్తం రూ.186.04 కోట్లు.
- మహిళా హెల్ప్‌లైన్‌కు 2017-18లో రూ.10కోట్లు కేటాయించగా.. ఈ దఫా రూ.28.8 కోట్ల కేటాయింపు.
- జాతీయ మహిళా కమిషన్‌కు 2018-19కి రూ.24 కోట్ల కేటాయింపు.
- ఆడపిల్లల అక్రమ రవాణా నిరోధానికి ఉద్దేశించిన పథకానికి రూ.60 కోట్లు. గతేడాది ఈ మొత్తం రూ.35 కోట్లు.
- 'నిర్భయ నిధి'కి పెరిగిన నిధులు. ఈ ఏడాదికి రూ.19.75 కోట్లు. 2017-18కి సవరించిన అంచనాల ప్రకారం రూ.11.20 కోట్లు.
- 'ప్రధానమంత్రి మాతృవందన యోజన'కు రూ.2400 కోట్లు కేటాయింపు.
- ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద పేద మహిళలకిచ్చే ఉచిత గ్యాస్ కనెక్షన్ల సంఖ్య లక్ష్యం మరో 3 కోట్లు పెరిగింది. దీంతో నిరుపేద ఇల్లాలికి ఇచ్చే ఉచిత వంటగ్యాసు కనెక్షన్ల లక్ష్యం 8 కోట్లకు చేరింది.
- మహిళా స్వయం సహాయక బృందాల(ఎస్‌హెచ్‌జీ)కు ఇచ్చే రుణాల మొత్తం 2019 నాటికల్లా రూ.75 వేల కోట్లకు పెంపు. సేంద్రియ సాగు దిశగా వారికి ప్రోత్సాహం. జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం కింద చేపట్టేందుకు చేయూత.

# డిజిటల్ ఇండియా

భారత్‌ను సాంకేతిక విజ్ఞాన సమాజంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. కృత్రిమ మేధ, పరిశోధన, అభివృద్ధికి చర్యలు తీసకుంటున్నట్లు ప్రకటించింది.

- 'డిజిటల్ ఇండియా' కార్యక్రమానికి నిధులు రెట్టింపు చేస్తూ రూ.3073 కోట్లు కేటాయించింది.
- అత్యున్నత విద్యా కేంద్రాల ఏర్పాటుకు చేయూతనిచ్చే సైబర్ ఫిజికల్ వ్యవస్థ(సీపీఎస్)లు ఏర్పాటు చేస్తామని తెలిపింది.
- గ్రామాల్లో 5 లక్షల వైఫై హాట్‌స్పాట్ కేంద్రాలు ఏర్పాటుకు నిర్ణయం. దీంతో 5 కోట్ల మంది గ్రామీణులకు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుబాటులోకి వస్తాయి.
- టెలికాం రంగంలో మౌలిక వసతుల అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయింపు.
- మద్రాస్ ఐఐటీలో దేశీయ 5జి ప్రయోగ కేంద్రం ఏర్పాటుకు నిర్ణయం.



- బ్లాక్ చైన్ టెక్నాలజీకి ప్రోత్సాహం.

సాంకేతిక భారత్ దిశగా ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఉద్యోగాల కల్పనకు, గ్రామీణుల జీవనం మెరుగు పరిచేందుకు, నాణ్యమైన విద్యకు, ఆరోగ్య పరిరక్షణకు దోహదం చేస్తాయి.

BUDGET 2018

# అందరికీ గృహాలు



2022 నాటికి అందరికీ గృహవసతి కల్పించాలనే లక్ష్యంలో భాగంగా పలు ప్రత్యేక చర్యలకు కేంద్రం శ్రీకారం చుట్టింది. ఈ సారి గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లోనూ పేదలకు ఇళ్ల నిర్మాణానికి ప్రత్యేక చర్యలను బడ్జెట్‌లో వెల్లడించింది.

- ⇨ జాతీయ హౌసింగ్ బ్యాంకులో అందుబాటు ధరల గృహాల నిధి(ఏహెచ్ఎఫ్) ఏర్పాటు. ప్రభుత్వ అధీకృత బాండ్లు, ఇతర మార్గాల ద్వారా దీనికి నిధులు సమీకరిస్తారు.
- ⇨ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద గ్రామీణ ప్రాంతాల్లో 2018-19లో 51 లక్షల ఇళ్ల నిర్మాణం. ఇప్పటికే 2017-18లో 51 లక్షల ఇళ్ల కేటాయింపు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో కోటికిపైగా ఇళ్ల నిర్మాణానికి అవకాశం ఏర్పడుతుంది.
- ⇨ పట్టణ ప్రాంతాల్లో 37 లక్షల గృహాల నిర్మాణానికి సాయం.



"10 కోట్ల నిరుపేద కుటుంబాలకు 5 లక్షల ఆరోగ్య బీమా చారిత్రాత్మక నిర్ణయం. సంస్కరణలు, అభివృద్ధికి పెద్దపీట వేసేలా బడ్జెట్ ఉంది. నగదు బదిలీ పథకం ద్వారా మధ్య దళారుల పాత్ర పూర్తిగా తగ్గిపోయి, నేరుగా లబ్ధిదారులకే ప్రయోజనం కలగనుంది."

**-బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె. లక్ష్మణ్**

# రక్షణ రంగానికి పెద్దపీట

2018-19కు గానూ రక్షణ రంగానికి రూ. 2.95 లక్షల కోట్ల బడ్జెట్‌ను కేంద్రం కేటాయించింది. మొత్తం బడ్జెట్‌లో ఇది 12.1 శాతం. గతేడాది (రూ. 2.74 లక్షల కోట్లు) కన్నా ఈ సారి రక్షణ బడ్జెట్‌ను 7.81 శాతం పెంచారు.

తాజా రక్షణ బడ్జెట్‌లో మూలధన వ్యయం రూ. 99.9 వేల కోట్లు. కేంద్ర బడ్జెట్‌లోని మొత్తం మూలధన వ్యయంలో దీని వాటా 33.1 శాతం. నూతన ఆయుధాలు, యుద్ధ విమానాలు, యుద్ధ నౌకలు, ఇతర సైనిక సామగ్రి కొనుగోలుతో పాటు.. ఆధునికీకరణ చర్యల కోసం దీన్ని ఖర్చు చేస్తారు. గతేడాది రక్షణ బడ్జెట్‌లో మూలధన వ్యయంగా రూ. 86.5వేల కోట్లు కేటాయించారు.

- ☞ రెవెన్యూ వ్యయంగా రూ. 1.96 లక్షల కోట్లను ఈ సారి కేటాయించారు. వేతనాలు, సైనిక వ్యవస్థల నిర్వహణ తదితర చెల్లింపులకు దీన్ని ఖర్చు చేస్తారు.
- ☞ ఇవి కాకుండా రూ. 1.08 లక్షల కోట్లను రక్షణ రంగంలో పింఛన్ల కోసమే కేటాయించారు. వీటిని బడ్జెట్‌లో కలపలేదు. గతేడాది అంచనాలతో పోలిస్తే ఇవి 26.6 శాతం పెరిగాయి.



- ☞ సరిహద్దు ప్రాంతాలకు అనుసంధానతను పెంచడంపైనా ప్రభుత్వం దృష్టి పెట్టింది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని సెలా పర్వతమార్గం కింద సొరంగ నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించింది. జమ్మూకశ్మీర్‌లోని లద్దాఖ్ ప్రాంతానికి అన్ని కాలాల్లోనూ చేరుకునేలా.. రోహ్‌తాంగ్ సొరంగం నిర్మాణం ఇప్పటికే పూర్తైంది. 14 కి.మీ.ల పొడవైన జోజిలా సొరంగ నిర్మాణ కాంట్రాక్టుకు సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి.




భారత్‌లో తయారీకి(మేక్ ఇన్ ఇండియా) ఊతమిచ్చేందుకు గాను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే మొబైల్ ఫోన్లపై కస్టమ్స్ సుంకం 15 శాతం నుంచి 20 శాతానికి పెంచారు. ఆ ఫోన్ల కొన్ని విడిభాగాలు, ఉపకరణాలపై కూడా 15శాతానికి పెంచారు. కొన్ని టీవీ విడిభాగాలపై 15 శాతం కస్టమ్స్ సుంకం విధింపు.

# మైనార్టీ శాఖకు 4,700 కోట్లు



మైనార్టీల వ్యవహారాల శాఖకు ఈసారి కేంద్రం రికార్డు స్థాయిలో కేటాయింపులు పెంచింది. 2017-18లో రూ. 4,197 కోట్లుగా ఉన్న కేటాయింపులను.. ఈసారి రూ. 4,700 కోట్లు చేసింది. ఈ శాఖకు 2015-16లో రూ. 3,713 కోట్లు.. 2016-17లో రూ. 3,800 కోట్లు కేటాయించింది.

# అభివృద్ధి 'దారు'లు

## కేటాయింపులు : రూ.71 వేల కోట్లు

మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్ల నిర్మాణానికి కేంద్రం భారీగా నిధులు కేటాయించింది. 2017-18లోనే 9 వేల కిలోమీటర్లకుపైగా పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం పూర్తవుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది.

- 'భారతమాల పరియోజన' పథకం తొలిదశలో భాగంగా రూ.5.35 లక్షల కోట్లతో 35 వేల కిలోమీటర్ల పొడవైన రహదారులను నిర్మించనున్నారు.
- ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన(పీఎంజీఎస్‌వై) పథకం మూడో దశ కింద గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి రూ.19 వేల కోట్లు కేటాయించారు. దీనిలో భాగంగా గ్రామీణ ప్రాంతాలను వ్యవసాయ మార్కెట్లు, పాఠశాలలు, ఆస్పత్రులతో అనుసంధానించే రోడ్లను నిర్మిస్తారు.




### టోల్ కష్టాలకు చెల్లు

రుసుము చెల్లింపునకుగాను టోల్‌ప్లాజాల వద్ద అధిక సమయం ఎదురుచూసే పరిస్థితి మారనుంది. నగదు రూపంలో టోల్ చెల్లింపులకూ తెరపడనుంది. ప్లాజాల వద్ద వాహనాన్ని నిలిపే అవసరం లేకుండానే ఎలక్ట్రానిక్ విధానంలో రుసుము చెల్లించేందుకు వీలు కల్పించే 'ఫాస్టాగ్'లు విస్తృతంగా వినియోగంలోకి రానున్నాయి. ప్రయాణించిన దూరానికి మాత్రమే టోల్ చెల్లించేందుకు వీలుగా కొత్త విధానాన్ని ప్రభుత్వం తీసుకురానుంది. మరోవైపు, రోడ్డుమార్గాల ఆస్తులను 'ప్రత్యేక ప్రయోజన సంస్థ(ఎస్‌పీవీ)'లుగా మార్చడంతోపాటు ఆదాయ సముపార్జనకుగాను 'టోల్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్(టీవోటీ)', 'మౌలిక వసతుల పెట్టుబడుల నిధి' వంటి వినూత్న పద్ధతులను ఉపయోగించే అవకాశాలను జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) పరిశీలించనుంది.

# విద్యాభివృద్ధిరస్తు!

దేశంలో ప్రతి చిన్నారికీ విద్యావకాశాలను చేరువ చేయటంతో పాటు వారి చదువులు నాణ్యమైనవిగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అదే సమయంలో ఆధునిక వసతుల కల్పన, ఉన్నత విద్యలో సంస్కరణలు, డిజిటలైజేషన్‌కు ప్రాధాన్యమిచ్చింది. ఉన్నత విద్యా సంస్థల నిధుల కొరత సమస్యను అధిగమించేందుకు కొత్త మార్గాన్ని ప్రతిపాదించింది. పాఠశాల విద్యలో ఉపాధ్యాయుల శిక్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్న ప్రభుత్వం ఏకీకృత బీఎడ్ కార్యక్రమాన్ని ముందుకుతెచ్చింది. విద్యా బోధనలో ఆధునిక సాంకేతికతను పూర్తిస్థాయిలో వినియోగించనుంది.




- కొత్తగా రెండు పూర్తిస్థాయి స్పా (స్కూల్స్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్)ల స్థాపన. స్వయంప్రతిపత్తి గల మరో 18 స్పాలను ఐఐటీలు, ఎన్ఐటీల ప్రాంగణాల్లో నెలకొల్పటం.
- దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో బీటెక్ చదివే వెయ్యి మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రధాన మంత్రి విశిష్ట సభ్యత్వ (ఫెలోషిప్) పథకం కింద ఐఐటీలు, ఐఐఎస్సీ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ సైన్సెస్)లలో పీహెచ్‌డీలు చేసే అవకాశం. పరిశోధకత్వానికి ఆకర్షణీయమైన ఉపకారవేతనాలు అందజేస్తారు.



- వైద్యులు, రోగుల నిష్పత్తి మధ్య అంతరాన్ని తగ్గించేందుకు కనీసంగా ప్రతి మూడు పార్లమెంటరీ నియోజకవర్గాల పరిధిలో కొత్తగా ఒక వైద్య కళాశాల ఏర్పాటు.
- ఉన్నత విద్యలో పెద్ద ఎత్తున సంస్కరణలను ప్రవేశపెట్టే దిశగా ఈ రంగంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిధులను సమకూర్చేందుకు సరికొత్త నమూనాను అనుసరించనున్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే ఐఐటీలు, ఎన్ఐటీలు, ఐఐఎంలు తమకు అవసరమైన మొత్తం నిధుల్లో 25శాతం వరకూ ఆ విధానంలో సేకరిస్తారు.

తోటివారికి పనికి వచ్చే సందలే నిజమైన సమపదలు. - భారవి

ముఖాముఖి

# రైతుకు అధిక మద్దతు ధరపై పట్టుదలతో ఉన్నాం




**రైతులు కష్టించి పండించిన పంటలకు కనీస మద్దతు ధరలు (ఎంఎస్‌పి) ఉత్పత్తి వ్యయానికి కనీసం 50 శాతం అదనంగా ఉండేటట్లు చూడాలని ఎన్డీఏ ప్రభుత్వం 2018-19 బడ్జెట్‌లో నిర్ణయించింది. అలాగే ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకాన్ని ప్రకటించింది. అయితే ఈ రెండు భారీ పథకాలకు నిధులు ఎక్కడినుంచి వస్తాయనే ప్రశ్నలు ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన వెంటనే విశ్లేషకుల నుంచి, నిపుణుల నుంచి వినిపించాయి. ఆర్థిక మంత్రి ఈ సందేహాలపై స్పందిస్తూ ఈ రెండు పథకాలకు నిధుల కొరత ఉండదని, తాను బడ్జెట్‌తో చేసిన పన్ను ప్రతిపాదనలు ఈ సంక్షేమ పథకాలకు అవసరమైన నిధులను సమకూర్చుతాయన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశ పెట్టిన అనంతరం ఒక ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జైట్లీ ఈ ఆర్థిక సంవత్సరమే కాక రాబోయే సంవత్సరాల ఆర్థిక, సామాజిక అవసరాలను పరిగణనలోకి తీసుకుందని వివరించారు.**

**ప్ర: ఇది ఎన్నికల బడ్జెట్ అని విమర్శకులు అంటున్నారు?**

**జ:** ఈ బడ్జెట్ ద్రవ్య సంయమనం, సామాజిక, ఆర్థిక అవసరాల సమ్మేళనం. ఈ ఒక్క ఏడాదికే కాదు, రాబోయే సంవత్సరాలకు కూడా ఈ బడ్జెట్‌లో మేము ఒక పథం నిర్దేశించుకున్నాం. బడ్జెట్‌లో పేర్కొన్న 3.5 శాతం ద్రవ్యలోటుకు కారణం ఈ ఆర్థిక సంవత్సరంలో వస్తు, సేవల ద్వారా వచ్చే పన్ను ఆదాయంలో కేవలం 11 నెలల ఆదాయాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం. మార్చి ఆదాయం ఏప్రిల్‌లో జమ అవుతుంది. అంటే తదుపరి ఆర్థిక సంవత్సరంలోకి వెళ్తుంది. ద్రవ్యలోటు అంచనా 3.2 శాతం నుంచి 3.5 కు పెరగడానికి ఇదే కారణం. అదీకాక పలు వ్యవస్థాగత మార్పుల ప్రభావం కూడా ద్రవ్యలోటుపై ఉంది.

మా బడ్జెట్‌లో వ్యవసాయానికి, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమానికి, మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యమిచ్చిన విషయం స్పష్టంగానే కనిపిస్తోంది. వ్యవసాయం విషయానికొస్తే రైతు తన పంటకు పెట్టిన ఖర్చు మీద కనీసం 50 శాతం ఎక్కువ ధర పొందాలన్న సూత్రాన్ని మేము అంగీకరించాం. ఖర్చులకు వెరవకుండా ఈ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేసి తీరాలన్న పట్టుదలతో ఉన్నాం.

**ప్ర: సామాజిక రంగానికి ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారు?**

**జ:** పేద కుటుంబాలకు వంటగ్యాస్ ఇచ్చే ఉజ్వల పథకం విజయవంతంగా అమలవుతోంది. ఎనిమిది కోట్ల కుటుంబాలకు వంట గ్యాస్ సౌకర్యం కల్పించాలన్న లక్ష్యం చేరుకోవడం చాలా ముఖ్యం. బడ్జెట్‌లో ప్రకటించిన ఆరోగ్య బీమా చాలా పెద్ద పథకం. పదికోట్ల పేద కుటుంబాలకు ఏడాదికి కనీసం రూ.5 లక్షల బీమా కల్పించనున్నాం. ఇది దేశంలో మొట్టమొదటి భారీ సామాజిక భద్రతా పథకం. పేదలకు ఇప్పుడు సబ్సిడీ మీద నిత్యావసర సరకులు అందుతున్నాయి. వారికి గృహవసతి, గ్రామాల్లో రోడ్లు, విద్యుదీకరణ, మరుగుదొడ్లు, ప్రతి ఇంటికీ వంట గ్యాస్ అందించడంపై దృష్టి పెట్టాం. ఇవిగాక గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఏడాదికి రూ.55 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇప్పుడు అదనంగా ఆరోగ్య భద్రత అందించనున్నాం. పేదలు మా ప్రభుత్వంలో ఒక సంరక్షకుడిని చూడవచ్చు.

**ప్ర: కానీ బడ్జెట్ మధ్య తరగతిలో నిరాశ మిగిల్చిందన్న వాదనలున్నాయి..?**

**జ:** గత నాలుగేళ్ళుగా పన్ను లేని ఆదాయ పరిమితిని పెంచుతూ వస్తున్నాం. రూ.5 లక్షల వరకు 5శాతం శ్లాబు ప్రవేశపెట్టాం. ఇది ప్రపంచంలోనే అతి తక్కువ పన్ను శ్లాబు. ఇంటి రుణాలకు ఎక్కువ మినహాయింపు ఇచ్చాం. అలాగే ఆదాయం పన్ను సెక్షన్ 80 సి కింద మినహాయింపుల పరిమితి పెంచాం. ప్రామాణిక మినహాయింపు రూ.40 వేలుగా నిర్ణయించడం వల్ల పెద్ద సంఖ్యలో ఉద్యోగులు లాభపడతారు. అందువల్ల ఏడాదికి రూ.5-7



ప్రభుత్వం ఏ పార్టీదైనా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలి. - దీన్‌దయాళ్జీ

## విశేషాలు

- ☞ రూ. 1.69 లక్షల కోట్లకు చేరనున్న ఆహార రాయితీ.
- ☞ అన్ని రంగాల్లో కొత్త ఉద్యోగుల తరపున ఉద్యోగ భవిష్య నిధికి వేతనంలో 12 శాతం మొత్తాన్ని చెల్లించనున్న ప్రభుత్వం.
- ☞ రైతులకు మరింత ఆదాయం వచ్చేలా చర్యలు.
- ☞ డిజిటల్ భారత్‌కు రూ. 3073 కోట్లు.
- ☞ రూ. 5.97 లక్షల కోట్లతో మౌలిక సదుపాయాల అభివృద్ధి.
- ☞ పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం రూ. 80,000 కోట్లు.
- ☞ వ్యక్తిగత ఆదాయపు పన్ను శ్లాబులు, పన్ను రేట్లు యథాతథం.
- ☞ రవాణా భత్యం, వైద్య ఖర్చులకు బదులుగా రూ. 40,000 ప్రామాణిక తగ్గింపు.
- ☞ వ్యవసాయ రుణాల లక్ష్యం మరో రూ. లక్ష కోట్లు పెంపు.
- ☞ ప్రస్తుత ఆర్థిక సంవత్సర ద్వితీయార్థంలో ఆర్థిక వృద్ధి 7.2 - 7.5 శాతం ఉంటుందని అంచనా. గత మూడేళ్లలో సగటు వృద్ధి 7.5 శాతం
- ☞ పెట్టుబడి సాధనంగా బంగారాన్ని పరిగణించడానికి కొత్త విధానం.

లక్షల ఆదాయం పొందే వాళ్ళు చాలా తక్కువ పన్ను కడతారు. జీఎస్టీ వ్యాపారులకు తనిఖీల బెడద నుంచి విముక్తి కల్పించింది.

**ప్ర: పంటలకు ఎక్కువ కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) ప్రకటించడం వల్ల ద్రవ్యోల్బణం (ధరలు) పెరుగుతుందన్న భయాలు వ్యక్తమవుతున్నాయి?**

**జ:** కనీస మద్దతు ధరలు కొన్ని సంవత్సరాలుగా పెరుగుతూనే వస్తున్నాయి. చేయాల్సిందల్లా ఇప్పుడున్న ధరలను మేము నిర్దేశించుకున్న (ఉత్పత్తి వ్యయంపై) 50 శాతం అదనపు మద్దతు ధరకు మధ్య ఉన్న అంతరాన్ని భర్తీ చేయడమే. దీని ప్రభావం మార్కెట్ ధరలపై స్వల్పంగానే ఉంటుంది.

**ప్ర: ఆరోగ్య బీమా పథకానికి నిధుల సంగతేమిటి?**

**జ:** దీర్ఘకాలిక పెట్టుబడి లాభాల పన్ను (లాంగ్‌టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్), అదనపు సెస్సుల ద్వారా ఈ పథకానికి నిధులు సమకూర్చుకుంటాం. ఈ ఏడాది జీఎస్టీ నుంచి కూడా ఆదాయం పెరుగుతుంది.

**ప్ర: నల్లధనం పై పోరాటం గురించి బడ్జెట్‌లో పెద్దగా ప్రస్తావించలేదు?**

**జ:** అవును. నల్లధనాన్ని వెలికి తీయడానికి గత నాలుగేళ్ళలో మేము చాలానే చేశాం. ఆ పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. మేము ఈ దిశలో చేపట్టిన చర్యల ఫలితంగా పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది, పన్నుల ద్వారా వచ్చే ఆదాయమూ పెరిగింది.

**ప్ర: ఆర్థిక సంవత్సరాన్ని మారిస్తే మరో పూర్తి స్థాయి బడ్జెట్‌కు అవకాశం ఉంటుందా?**

## స్వచ్ఛ భారత్




- ➢ కేటాయింపు: రూ. 17,843 కోట్లు
- ➢ ఇందులో గ్రామీణ ప్రాంతాలకు: రూ. 15,343 కోట్లు
- ➢ పట్టణ/నగర ప్రాంతాలకు: రూ. 2,500 కోట్లు

**జ:** దాని గురించి ఇప్పుడే వ్యాఖ్యానించడం సమంజసం కాదు.

**ప్ర: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మీరు పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాన్ని దాటేశారు. భారీ ప్రభుత్వ రంగ సంస్థల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ విషయంలో మీరు ఎయిర్ ఇండియాను దాటి ముందుకు వెళతారా?**

**జ:** నేను ఇంతకుముందే చెప్పాను, నీతి ఆయోగ్ ప్రకటించిన జాబితాలోని కంపెనీలు మా ఎజెండాలో ఉన్నాయి.

**ప్ర: ద్రవ్యలోటు ఎక్కువగా ఉండటం, పెరుగుతున్న చమురు ధరల నేపథ్యంలో వడ్డీ రేట్ల తగ్గింపునకూ అవకాశాలు తక్కువేనంటారా?**

**జ:** ఇది రిజర్వ్ బ్యాంకు పరిధిలోని అంశం. నేనేమీ వ్యాఖ్యానించలేను. ■



ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమ బడ్జెట్ ప్రకటించినందున సంతోషంతో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు



జనవరి 28న బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావుని కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులు

# మహిళలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, వడ్డీలేని రుణాలు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదు

మహిళలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, వడ్డీలేని రుణాలు ఇచ్చేంత వరకు బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో మహిళా యుద్ధభేరీలు కొనసాగిస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మన్ హెచ్చరించారు. అలాగే రాష్ట్రంలో ఏరులై పారుతున్న మద్యాన్నీ నియంత్రించాలని డిమాండ్ చేశారు.

టీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల పై బిజెపి చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఫిబ్రవరి 2న మహిళా మోర్చా ఆధ్వర్యంలో “మహిళా యుద్ధభేరి” నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్ మాట్లాడుతూ.. కేసీఆర్ ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే మొదటి ముఖ్యమంత్రి దళితుడినే చేస్తామని హామీ ఇచ్చి తర్వాత తానే సీఎం పీఠం మీద కూర్చున్నారని, దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల హామీలు తుంగలో తొక్కారని విమర్శించారు. టీఆర్ఎస్ ప్రజలకు చేసిన ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేకపోయిందని విమర్శించారు. రాష్ట్రం



ఏర్పడి నాలుగేళ్లు కావొస్తున్నా ఇంతవరకు మూడెకరాల భూమి ఇవ్వలేదని, దళితులపై అత్యాచారాలు, దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నికలకు ముందు ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన కేసీఆర్ నాలుగేళ్లయినా ఆ హామీని నెరవేర్చలేదని, ఓయూలో మురళీ అనే విద్యార్థి ఉద్యోగం రాక ఆత్మహత్య చేసుకుంటే అక్కడికి వెళ్లిన వారందరినీ అరెస్టులు చేసి ఎక్కడికక్కడ అణచివేత ధోరణిని కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. ఇంటికో ఉద్యోగం రాలేదు కానీ కేసీఆర్ కుటుంబంలో మాత్రం నాలుగు రాజకీయ పదవులు వచ్చాయని విమర్శించారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల పట్ల తీవ్ర వివక్ష చూపుతోందని మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు అవుతున్నా ఇంతవరకు కేబినెట్‌లో ఒక్క మహిళకు అవకాశం కల్పించకపోవడమే అందుకు నిదర్శనమని విమర్శించారు. కేసీఆర్ మాటల గారడితో కడుపు నిండుతుందని, ఆయన చేతలు చూస్తే మాత్రం కడుపు మండుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఇళ్లు కట్టించమంటే.. ఉన్న సచివాలయాన్ని మార్చేసి పరేడ్ గ్రౌండ్‌లో కొత్త సచివాలయం కడతామనడం దారుణమని అన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో సచివాలయం నిర్మాణాన్ని బిజెపి వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. కేసీఆర్ తీరు ‘నచ్చితే నజరానా, లేదంటే జరిమానా’ల ఉందని నిప్పులు చెరిగారు.

రాష్ట్రంలో దాదాపు 4 లక్షల పైగా మహిళా సంఘాలు ఉంటే అందులో దాదాపు 50 లక్షల మంది సభ్యులుగా ఉన్నారని, ఏ ఒక్కరికీ ఇంతవరకు వడ్డీలేని రుణాలిచ్చిన దాఖలాలు లేవని దుయ్యబట్టారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇవ్వకపోగా... దాదాపు రూ.1300 కోట్ల బకాయిలను కూడా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదని మండిపడ్డారు. తాగడానికి గుక్కెడు మంచినీళ్లు కావాలని మహిళలు మొత్తుకుంటుంటే.. అడుగడుగునా బార్లను తెరిచి బీర్లు అమ్ముతున్నారని, తాగునీటిని మాత్రం అందించడం లేదని టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎండగట్టారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతున్నా ఈ ప్రభుత్వం చోద్యం చూస్తుందని, విచ్చలవిడిగా తెరిచిన బెల్ట్ షాపుల వల్ల వేల కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని డాక్టర్ లక్ష్మన్ ఆవేదన వ్యక్తం చేశారు.




మహిళా సంక్షేమం కోసం నరేంద్రమోదీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మహిళల పట్ల చిన్నచూపు చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ‘బేటీ బచావో–బేటీ పఢావో’, ‘సుకన్య సమృద్ధి యోజన’ వంటి పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ‘ముద్ర యోజన’ ద్వారా రుణాలు ఇస్తోందని తెలిపారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ‘ప్రధానమంత్రి ఆవాస్ యోజన’ కింద కేంద్రం నిధులు ఇస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఎందుకు ఇల్లు నిర్మించి ఇవ్వడం లేదని డాక్టర్ లక్ష్మన్ ప్రశ్నించారు.

బిజెపి తెలంగాణ మహిళా మోర్చా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి సరోజ్ పాండే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మహిళా మోర్చా ఇంచార్జ్ టి.ఆచారి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విజయ, మహిళా మోర్చా రాష్ట్ర నేతలు పాల్గొన్నారు. మహిళా యుద్ధభేరికి బిజెపి కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున తరలిరావడంతో వేదిక పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి.

–జనసందేశ్ ప్రతినిధి

## మహిళలంతా టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలదీయాలి



మహిళల పట్ల సీఎం కేసీఆర్ తీవ్ర నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సరోజ్ పాండే విమర్శించారు. నాలుగేళ్లయినా ఇంతవరకు ˇబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం ఊసే లేదని మహిళా యుద్ధభేరిలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సరోజ్ పాండే అన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో ఇప్పటి వరకు ఒక్క మహిళకూ స్థానం లేకపోవడం పట్ల ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

దక్షిణ భారతదేశంలో తెలంగాణ సంస్కృతికి విశేష ప్రాధాన్యత ఉందని ఆమె అన్నారు. ఇక్కడి కట్టుబొట్టు, ఆచార, వ్యవహారాలు చక్కగా ఉంటాయని కొనియాడారు. ఈ రోజుల్లో పురుషుల కంటే స్త్రీలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలే పురుషులకు ఎంతో బలమని సరోజ్ పాండే అన్నారు. ఇంటిని చక్కదిద్దుకునే మహిళ, రాజకీయాల ద్వారా దేశాన్ని చక్కదిద్దగలరని ఎందరో నిరూపించారని తెలిపారు.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ.. టీఆర్ఎస్ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాన్ని ఆలస్యం చేస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చడం లేదని ఆమె విమర్శించారు. మహిళలు ఐకమత్యంతో కొట్లాడితే ఏదైనా సాధించగలరని, మహిళలు అంతా కలిసి కేసీఆర్ ప్రభుత్వాన్ని నిలదీస్తేనే ఇచ్చిన హామీలు నెరవేరుతాయని సరోజ్ పాండే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన బంజారా మహిళలు సరోజ్ పాండేని సత్కరించారు.



## మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి



మహిళా సాధికారితతోనే దేశం అన్నిరంగాల్లో వృద్ధి చెందుతుందని మహిళా యుద్ధభేరిలో పాల్గొన్న కేంద్ర మాజీ మంత్రి, ఎంపీ బండారు దత్తాత్రేయ అన్నారు. దేశాభివృద్ధికి, అభ్యున్నతికి మహిళా శక్తి కీలకమని వ్యాఖ్యానించారు. వ్యాపారం, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో మహిళల పాత్ర అనిర్వచనీయమైనదని అన్నారు. మహిళా సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో మహిళలపై చోటు చేసుకున్న పలు ఘటనలు తీవ్రంగా కలవర పరిచాయని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమైందని బండారు దత్తాత్రేయ ఆవేదన వ్యక్తం చేశారు. నిండు గర్భిణీపై అత్యాచారం హత్య, హయత్‌నగర్‌లో బిటెక్ విద్యార్థిని హత్య దిగ్భ్రాంతికి గురి చేశాయని ఆయన అన్నారు. మహిళలపై నేరాలకు పాల్పడుతున్న నేరగాళ్లకు మరణశిక్ష విధించాల్సిన అవసరం ఉందని దత్తాత్రేయ స్పష్టం చేశారు.

## కేసీఆర్ మెడలు వంచాల్సిన సమయం ఆసన్నమైంది



పావలా వడ్డీ ఎందుకు... పూర్తిగా వడ్డీలేని రుణాలిస్తామని ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పిన కేసీఆర్.. అధికారంలోకి వచ్చాక మహిళలకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విజయ విమర్శించారు. మహిళలకు వడ్డీలేని రుణాల కోసం కేంద్రం నిధులు ఇస్తున్నప్పటికీ.. ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క మహిళకు కూడా వడ్డీలేని రుణాలు ఇచ్చిన దాఖలాలు లేవని ఆమె దుయ్యబట్టారు. తెలంగాణ మహిళలను మాటల గారడీతో మోసం చేసిన కేసీఆర్ మెడలు వంచాల్సిన తరుణం ఆసన్నమైందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతారా.. లేదా.. అని కేసీఆర్‌ను ప్రశ్నించాలని మహిళలకు పిలుపునిచ్చారు. సమగ్ర కుటుంబ సర్వే చేయించి 20 లక్షల మందికి ఇళ్లు లేవని తేల్చారని, అయితే అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయినా ఇంతవరకు ఒక్క మహిళకు కూడా ఎందుకు ఇల్లు ఇవ్వలేదని ఆమె ప్రశ్నించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, వడ్డీలేని రుణాలు ఇవ్వక టీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని దుయ్యబట్టారు. అటు మద్యాన్నీ ఏరులై పారించి మహిళల ఉసురు పోసుకుంటుందని విరుచుకుపడ్డారు. అందుకే టీఆర్ఎస్ ప్రభుత్వం బిజెపి మహిళా మోర్చా యుద్ధభేరి మోగించిందని స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు మహిళా యుద్ధభేరీలు కొనసాగుతూనే ఉంటాయని ఆమె హెచ్చరించారు.



అనుభవాలతో పండిన ముఖబింబం పవిత్రమైన స్థలంలోని ప్రమిదలా వెలుగుతుంది. – బైరస్

భావ పరివర్తన చాలదు, హృదయ పరివర్తన కావాలి. – శ్రీ దత్తోపంత్ ఠెంగ్డే

ఏకాత్మత

# సంఘర్షణ ఫలితమే పురోగతి పశ్చిమ దోషం!

• శివరాం

జాతి, రాజ్యం పర్యాయ పదాలనే భావనతో పాశ్చాత్యులు తికమక పడడం వల్లనే వారికి చిక్కులు. వాస్తవానికి జాతి, రాజ్యం రెండూ ఒకటి కావు. మన దేశంలో రాజ్యం సామాజిక ఒప్పంద సిద్ధాంత ప్రకారం ఏర్పాటైంది. మొదట్లో రాజు లేడు. కృత యుగంలో రాజ్యం లేదు, రాజు లేడు. ధర్మానుసరణతో పరస్పరం రక్షించుకుంటూ సమాజం నిలబడిం ది. అని మహాభారతం చెపుతున్నది. ఆ తరువాత అంతరాయం వల్ల అరాచ కం ఏర్పడి పేరాశ, క్రోధములది పైచేయి కాగా ధర్మం క్షీణించి, బలవంతుడిదే రాజ్యం అనే స్థితి దాపురించింది. ఈ పరిణామాలకు కలత చెందిన రుషులు న్యాయం కోసం బ్రహ్మ వద్దకు వెళ్తే తాను రచించిన “న్యాయం, రాజ్య పాలన” అనే గ్రంథాన్ని ఇచ్చాడు. మొదటి రాజు కావలసిందని ఆయన మనువు ను అడిగాడు. ఒక రాజు ఇతరులను కారాగారంలో పెట్టడం, శిక్షించడం వంటివి చేయాల్సి వస్తుందని, అలాంటి పాపాలు చేసేందుకు తాను సిద్ధంగా లేనని మనువు తిరస్క రించాడు. దానిపై బ్రహ్మ సమాజం శాంతితో ధర్మం ప్రకారం జీవించ గల పరిస్థితులు నెలకొల్పడం లక్ష్యం అయినంత కాలం రాజుగా నీ చర్యలు పాపం కావని, ఇది నీ బాధ్యత, ధర్మం అని చెప్పాడు. అంతే గాక నీ ప్రజలు చేసే కర్మల్లో నీకు వాటా లభిస్తుంది. కనుక వారు ధర్మానుసారం మెలగితే నువ్వు కూడా గణనీయంగా ధర్మ సముపార్జన చేయవచ్చు అన్నాడు. ఇక్కడ స్పష్టంగా చెప్పకపోయినప్పటికీ ఒక రాజు పాలనలోని సమాజం పాపానికి పాల్పడితే దానిలో భాగం కూడా రాజు ఖాతాలోకి దానంతటదే వెళ్ళి తీరుతుందని నమ్ముతున్నా. కేవలం మంచి విషయాల్లోనే గాని చెడ్డ విషయాల్లో వాటా రాజుకు చెందకపోవడం సరికాదు. మంచి, చెడుల్లో వాటా ఏకరీతిగా చెందాలి. అలా ఒప్పందంలా రాజ్యం ఉనికిలోకి వచ్చింది. ఈ ఒప్పంద సిద్ధాంతం రాజ్యానికి అన్వయించవచ్చు గాని, జాతికి కాదు.

పశ్చిమాన ఇది సరిగ్గా వ్యతిరేకం. వారి ప్రకారం ఒక జాతిగా సమాజం ఒప్పందం. కాని రాజు దివ్యాధికారాలు కలిగి దైవానికి ఏకైక ప్రతినిధిని అని తనకు తాను ప్రకటించుకున్నాడు. ఇది తప్పు. మనదేశంలో పూర్వం తొలి రాజు గుర్తించబడి ఉండవచ్చు. కాని సమాజం ఒక జాతిగా స్వయంభువు. రాజ్యం కేవలం సంస్థ మాత్రమే.

రాజ్యం మాదిరే ఇతర సంస్థలు కూడా అవసరాన్ని బట్టి ఎప్పటికప్పుడు ఏర్పాటు అయినవి. ప్రతి వ్యక్తి కూడా ఏదో ఒకటి లేదా అంతకు మించి ఈ



సంస్థలకు అవయవమే. ఒక మనిషి తన కుటుంబంలో అలాగే అతని సముదాయంలో కూడా సభ్యుడే. అతను ఒక వృత్తి నిర్వహిస్తున్నట్లయితే సహచర వృత్తిదారుల సంఘంలో కూడా సభ్యుడు కావచ్చు. వీటన్నింటి పైన అతను సమాజంలో, జాతిలోనూ సభ్యుడే. అంతకన్నా పెద్ద పరిధిలో చూస్తే, అతను మానవజాతిలో సభ్యుడు, మొత్తం విశాల విశ్వంలో భాగం. నిజం చెప్పాలంటే ఒకటిగా కనిపిస్తున్న వ్యక్తి బహుళసత్వమే (బహురూపి) గాని ఏక సత్వం (ఏక రూపి) కాదు. అతను కేవలం ఒకదానిలో భాగం కాక అనేక సంస్థల్లో సభ్యుడు. అతను అనేకంగా జీవిస్తాడు. ఐనప్పటికీ అతని బహుము ఖత్వంలోని విభిన్న పార్శ్వాలు ఒకదానితో మరోటి సంఘర్షిం చకపోగా పరస్పర సహకార, పరిపూరక, పోషక సంఘటనతో మెలగేట్లు అతను ప్రవర్తిల్లడమే అత్యంత ముఖ్యమైన విషయం. ఇది మనిషిలోని అంతర్గత సహజ లక్షణం.

దీన్ని సక్రమంగా ఉపయోగించుకున్న వాడు ఆనందిస్తాడు. లేని వాడు దుఃఖిస్తాడు. అలాంటి వాడికి జీవితంలో సమతుల అభివృద్ధి ఉండదు. ఒక ఉదాహరణ చూద్దాం. ఒక వ్యక్తి తన తల్లికి కొడుకు. భార్యకు భర్త, సోదరికి సోదరుడు, కుమారుడికి తండ్రి. ఒక్క మనిషే ఒక తండ్రి, ఒక కొడుకు, ఒక సోదరుడు, ఒక భర్త కూడా. తెలివి, అవగాహన, చాకచక్యంతో అతను ఈ సంబంధాలన్నింటినీ నిర్వహించాలి. దీన్లో విఫలమైన చోటే సంఘర్షణ. అతను ఒకరి వైపు మొగ్గితే అవతలి వాళ్ళు అన్యాయం అంటారు. అతని భార్య, సోదరిల మధ్య, తల్లి, పెళ్ళాం మధ్య ఘర్షణలు అతడు సరిగా సమర్థతతో వ్యవహరించలేని ఫలితమే. ఆ పైన అతని సంబంధాల్లో కొన్ని దెబ్బ తింటాయి. తల్లి, పెళ్ళాల పట్ల అతని విధుల ఘర్షణ అతన్ని బాధిస్తుంది. ఈ ఘర్షణను నివారించి, తన బాధ్యతలన్నిటినీ సక్రమంగా నెరవేర్చగలిగి నప్పుడు అతనిది సమగ్ర అభివృద్ధి అని చెప్పవచ్చు.

### సమాజం, వ్యక్తి మధ్య ఘర్షణ లేదు

వ్యక్తి బహుముఖాల మధ్య గాని, సమాజంలోని విభిన్న సంస్థల మధ్య గాని అనివార్యమైన శాశ్వత ఘర్షణ ఉంటుందనే భావనను మనం ఒప్పుకోం. అలాంటి ఘర్షణ కనిపిస్తే అది ప్రకృతి, సంస్కృతి గాక క్షీణత, వికృతి చిహ్నం. ఈ ప్రాథమిక సంఘర్షణ ఫలితమే మానవ పురోగతి అని కొందరు విశ్వసించడమే పాశ్చాత్య ఆలోచనల్లో దోషం. అందువల్లనే వ్యక్తికి రాజ్యానికి మధ్య సంఘర్షణ సహజంగా ఏర్పడేదే అని, దాని ఆధారంగానే వర్గ సంఘర్షణను కూడా వారు సిద్ధాంతీక రించారు. ■



జీవితమనే యుద్ధరంగంలో ధైర్యంగా పోరాడే సైనికుని శక్తి, స్ఫూర్తి మనకిప్పుడు కావాలి. - స్వామి వివేకానంద



జనవరి 30న జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్, శాసనసభ పక్షనేత జి.కిషన్ రెడ్డి తదితరులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అందరికీ గాంధీ చూపిన మార్గం అనుసరణీయమని ఈ సందర్భంగా సందేశమిచ్చారు.




సమ్మక్క సారలమ్మ జాతర పురస్కరించుకొని మేడారంలో అత్యవసర వైద్య సేవలందించేందుకు బిజెపి తెలంగాణ ఏర్పాటు చేసిన అంబులెన్స్‌లను రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్, శాసనసభ పక్షనేత జి.కిషన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. జనవరి 30న ఈ అంబులెన్స్‌లు హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయం నుంచి బయలుదేరి మేడారం చేరుకున్నాయి.



జనవరి 26న గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి శాసనసభ పక్షనేత జి.కిషన్ రెడ్డి, జాతీయ నాయకుడు ఎన్.ఇంద్రసేనా రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చింతా సాంబమూర్తి, డా॥ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




జనవరి 21న బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఐటీ సెల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్, ఐటీ సెల్ జాతీయ కన్వీనర్ అమిత్ మాలవీయ, రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి మంత్రి శ్రీనివాసులు, రాష్ట్ర ఐటీ సెల్ ప్రతినిధులు పాల్గొన్నారు.




సిక్కిం మాజీ గవర్నర్ వి.రామారావు వర్ధంతి పురస్కరించుకొని జనవరి 27న హైదరాబాద్‌లో నిర్వహించిన సెమినార్‌లో బిజెపి జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్, శాసనసభ పక్షనేత జి.కిషన్ రెడ్డి, శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు, ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్, సాక్షి ఎడిటర్ కె.రామచంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు.



జనవరి 26న గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ నెక్లెస్‌రోడ్డులో భారతమాత మహాహారతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు కె.రాములు, బిజెపి శాసనసభ పక్షనేత జి.కిషన్ రెడ్డి, శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు. ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాగతం

# కేంద్ర పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలి!

కేంద్రం సహాయంతో నడుస్తున్న పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లేప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర సహాయాన్నీ వివరించాలని కేంద్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమార్ తెలిపారు. జనవరి 25న రంగారెడ్డి జిల్లా నార్సింగిలో నిర్వహించిన చేవెళ్ళ-మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ స్కిల్ ఇండియా, ఉపాధి హామీ పథకం, గర్భిణి స్త్రీలకు రూ.6 వేల ఆర్థిక సహాయం, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, ఇ-నామ్, ముద్రా రుణాలు, రాష్ట్రంలో వేస్తున్న నాలుగు లేన్ల రోడ్లు, పేదలకు నివాస గృహాలు, ఇలా అనేక పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఇతోధికంగా సహాయం చేస్తుందని, వీటిని ప్రజల ముంగిటకు తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.

నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు అధిక నిధులు కేటాయిస్తుందని తెలిపారు. 2022 నాటికి దేశంలో అందరికీ గృహ వసతి కల్పించేందుకు ప్రధాని కృషి చేస్తున్నారని, దేశంలో ఇప్పటికే 20 లక్షల గృహాలు పూర్తయ్యాయని, మరో 51 లక్షల ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు.

'మన్‌రేగా'కు అధిక నిధులు కేటాయిస్తామన్నారు. అన్ని గ్రామాలకు ఇంటర్నెట్ కనెక్షన్ ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. భారతదేశ సమగ్ర అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. దేశాన్ని ప్రపంచంలోనే ఉన్నతస్థాయికి తీసుకువెళ్లే ప్రయత్నం ప్రధానమంత్రి చేస్తున్నారని అన్నారు. అవినీతిరహిత పాలన, ప్రజలకు మేలు చేయడానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు.

చేవెళ్ల-మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజక వర్గాలలో కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా పనిచేస్తున్నారని అభినందించారు. ఈ సమావేశంలో బిజెపి శాసనసభా పక్షనేత జి.కిషన్ రెడ్డి, శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు, శాసనసభాపక్ష ఉపనాయకులు ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు పేరాల శేఖర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు బద్దం బాల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥ ఎస్. మల్లా రెడ్డి, పి.మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డా॥ ప్రేమ్‌రాజ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కరణం ప్రహ్లాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

-జనసందేశ్ ప్రతినిధి



జనవరి 26న బిజెపి మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



జనవరి 26న మేడ్చల్ జిల్లా కూకట్‌పల్లి బిజెపి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



జనవరి 26న సూర్యాపేట జిల్లా మేళ్లచెరువులో బిజెపి నేతల గణతంత్ర దినోత్సవ వేడుకలు



జనవరి 26న బిజెపి జనగాం జిల్లా కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



పరోపకారమే పుణ్యం, పర పీడనమే పాపం. - శ్రీ విద్యా ప్రకాశనందగిరి స్వామి

జనవాణి

# మేఘాలయలో కమల వికాసం!!!

• సుధా కస్తూరి

మేఘాలయ ఈశాన్య భారతంలోని గిరిజన రాష్ట్రాలన్నిట్లోనూ భిన్నమైనది. నాగాలాండ్, మిజోరాంలా ఇది హింసాయుత పోరాటం ద్వారా ఏర్పడ్డ రాష్ట్రం కాదు. అదేవిధంగా అరుణాచల్‌లా ప్రత్యేక ఏజెన్సీగా ఉన్న రాష్ట్రమూ కాదు. శాంతియుతంగా జరిగిన ఉద్యమం ద్వారా 1971లో మేఘాలయ ఏర్పాటైంది. అందుకే మేఘాలయలో నాగాలాండ్, మిషోరాంల తరహాలో తీవ్రవాదం పెద్దగా ప్రబల లేదు. రెండు ప్రధాన గిరిజన తెగలు ఖాసీ, జయంతియాల ప్రాబల్యం ఉంటుంది.

మేఘాలయ అసెంబ్లీ ఎన్నిక వేడి ఇప్పుడు ఆ రాష్ట్రంలో రాజుకుంది. తొలిసారి బిజెపి అక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న ఆకాంక్షతో ముందుకు వెళ్తోంది. బిజెపి సొంత బలంతోనే ఎన్నికల బరిలోకి దిగుతోంది. కాంగ్రెస్‌ను గద్దె దింపేందుకు చాలా పెద్ద ఎత్తున ప్రయత్నం చేస్తోంది అరవై సీట్ల అసెంబ్లీలో ఆధిపత్యాన్ని సాధించేందుకు ప్రయత్నాలు సాగిస్తోంది.

ఈశాన్య భారతదేశంలోని జాతీయవాద శక్తులను, బలమైన ప్రాంతీయ పార్టీలను కలుపుకొని, ఈశాన్య రాష్ట్రాల ఉమ్మడి అభివృద్ధిని సాధించేందుకు బిజెపి ఆధ్వర్యంలో నార్త్ ఈస్ట్ డెమాక్రటిక్ అలయన్స్ ఏర్పాటైంది. దీనికి అసోం రాష్ట్ర మంత్రి హిమాంత భిశ్వ శర్మ నాయకత్వం వహిస్తున్నారు. మేఘాలయకి చెందిన రెండు ప్రధాన కాంగ్రెసేతర రాజకీయ శక్తులు– నేషనలిస్ట్ పీపుల్స్ పార్టీ, యునైటెడ్ డెమాక్రటిక్ పార్టీలు ఇప్పటికే చేరాయి. అయితే ఎన్నికల్లో మాత్రం బిజెపి ఒంటరిగానే పోరాడుతోంది. ఇప్పటికే పెద్ద సంఖ్యలో యువత బిజెపి వైపు చూస్తున్నారు. ఇటీవలే సీవాహ్లాంగ్ అనే కీలక నేత రెండు వేల మంది సభ్యులతో బిజెపిలో చేరారు. ఖాసీ నేత రీభోయ్ దాదాపు 700 మంది మద్దతుదారులతో కలిసి బిజెపిలో చేరారు. మరో కీలక నేత రాజమాలా రహ్మాన్ కూడా దాదాపు రెండు వేల మంది మద్దతుదారులతో కలిసి బిజెపిలో చేరబోతున్నారు. ఇప్పటికే బిజెపి అక్కడ భారీ బహిరంగ సభలను నిర్వహించింది.

ఇప్పటికే అసోం, మణిపూర్, అరుణాచల్‌లను కోల్పోయిన కాంగ్రెస్, త్రిపురలో దాదాపు తుడిచిపెట్టుకుపోయింది. గత పదేళ్లుగా ఎన్డీఏ కూటమి నాగాలాండ్‌లో అధికారంలో ఉంది. మేఘాలయలో కూడా ఓడిపోతే ఇక కాంగ్రెస్ ఒక్క మిజోరాంకే పరిమితమైపోతుంది. కాంగ్రెస్‌కు చెందిన అయిదుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఇటీవలే పార్టీని విడిచిపెట్టారు. ఈ చిన్ని రాష్ట్రంలో కాంగ్రెస్ అంతర్గత కుమ్ములాటలతో సతమతమౌతోంది. ముఖ్యమంత్రి ముకుల్ సాంగ్మా పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. మరికొందరు ఎమ్మెల్యేలు కూడా పార్టీని వీడే సూచనలు కనిపిస్తున్నాయి. ఫలితంగా నియోజకవర్గం స్థాయిలో పార్టీ పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారుతోంది. బిజెపి ఇప్పటికే ఖాసీ, జయంతియా, గారో తెగలలోకి వివిధ కార్యక్రమాల ద్వారా చొచ్చుకుపోతోంది. ప్రజల్లో బిజెపి పట్ల అనుకూలత వ్యక్తమవుతోంది. గతంలో ఎన్నడూ ఒక్క ఎమ్మెల్యే కూడా లేని బిజెపి ఈ రోజు ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగే స్థితిలో ఉంది. ఎన్డీఏ మిత్రపక్షాలు ఎన్పీపీ, యూడీపీలు అవసరమైతే బిజెపికి సమర్థనను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి మూడో వారంలో జరిగే ఎన్నికలు ఈ చిన్న రాష్ట్రం భవిష్యత్తును మార్చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

దీంతో కంగారు పడిన కాంగ్రెస్ తన మత రాజకీయాలకు తెర తీసింది. చర్చి సంస్థలను చేరదీసి, బిజెపికి వ్యతిరేకంగా కూడగట్టే ప్రయత్నాలు ప్రారంభించింది. మరోవైపు యువతను ఆకర్షించేందుకు తొలిసారి పార్టీ తరఫున రాక్ మ్యూజిక్ కాన్సర్టును నిర్వహించింది. అయితే మేఘాలయ ప్రజలు మార్పును స్పష్టంగా కోరుకుంటున్నారు. కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఈ ఈశాన్య రాష్ట్రంలో చరిత్రాత్మకమైన మార్పునకు రంగం సిద్ధమవుతోంది. ■



నేరేడుచర్ల మండలం పత్యపురం గ్రామంలో దళిత రైతుల నుంచి లాక్కొన్న భూములను తిరిగివ్వాలని డిమాండ్ చేస్తూ బిజెపి నేతలు నేరేడుచర్ల మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొబ్బా భాగ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




సాగునీటి కోసం పెద్దపల్లి ఎస్సారెస్పీ కార్యాలయం ముందు బిజెపి ధర్నాలో పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణా రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు కాశిపేట లింగయ్య, కాసర్ల తిరుపతి రెడ్డి తదితరులు



# 'గరిష్ట ప్రగతి కోసం భారీ లక్ష్యాలు'

**ఈ మార్చి చివరి నాటికి జాతీయ రహదారుల నిర్మాణం రోజుకు సగటున 30 కిలోమీటర్ల స్థాయికి పెరుగుతుందని కేంద్ర ఉపరితల, నౌకా రవాణా మంత్రి నితిన్ జైరాం గడ్కరీ ధీమా వ్యక్తం చేశారు. దేశంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎన్డీఏ ప్రభుత్వం నిర్దేశించుకున్న ప్రణాళికల గురించి ఒక ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో గడ్కరీ వివరించారు. జనసందేశ్ పాఠకుల కోసం ఆ ఇంటర్వ్యూ వివరాలు:**

● వర్మ

**ప్ర: జాతీయ రహదారులకు సంబంధించి 2018-19 ఆర్థిక సంవత్సరంలో మీ లక్ష్యాలేమిటి?**

**జ:** జాతీయ రహదారుల కాంట్రాక్టుల సంఖ్యను, నిర్మాణాన్ని కూడా పెంచాం. రహదారుల నిర్మాణ వేగం మార్చి ఆఖరు నాటికి రోజుకు సగటున 30 కిలోమీటర్లకు చేరుకోగలదని ఆశిస్తున్నాం. వచ్చే ఏడాదిలో దీన్ని రోజుకు 40 కిమీ స్థాయికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. నిస్సందేహంగా ఇది భారీ లక్ష్యమే. కాని గరిష్ట స్థాయి ప్రగతి సాధించే లక్ష్యంతో మేము ఈ భారీ లక్ష్యాలను నిర్దేశించుకున్నాం.

**ప్ర: పనులకు పెద్ద సంఖ్యలో టెండర్లు పిలవాలని కూడా మీరు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇలా ఎక్కువ పనులు ఒకేసారి చేపట్టడం కంటే ప్రస్తుత ప్రాజెక్టులలోనే నాణ్యమైన రోడ్లను నిర్మించడంపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించడం మంచిది కదా?**

**జ:** అవసరమైన భూమి అందుబాటులో లేకపోతే ఎక్కువ సంఖ్యలో పనులకు టెండర్లు పిలవడం వల్ల లాభం పెద్దగా ఉండదన్న అభిప్రాయం సరైనదే. భూమి అందుబాటులో లేకపోవడం వల్ల చాలా పనులకు అపాయింట్‌మెంట్ తేదీ (పనులు మొదలు పెట్టాల్సిన తేదీ) ఇవ్వలేక పోతున్నాం. భూసేకరణ విషయంలో మాకు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మరింత మద్దతు కావాలి. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్రాల్లో అనుసంధానతను పెంచి, ఆర్థిక కార్యకలాపాలకు ఊపునిస్తుంది. కనుక రాష్ట్రాలు ఈ ప్రాజెక్టుల అమలుకు మరింత చురుగ్గా సహకరించాలి.

**ప్ర: మీరు ఏ రాష్ట్రానికి వెళితే ఆ రాష్ట్రానికి భారీ రహదారి ప్రాజెక్టులను ప్రకటిస్తున్నారు. మరి వీటి అమలును గమనిస్తున్నారా? వాటికి అవసరమైన నిధుల గురించి అవగాహన ఉందా?**

**జ:** నేను ప్రకటించే ప్రాజెక్టులన్నీ ఇప్పటికే మా మంత్రిత్వ శాఖ రూపొందించిన ప్రణాళికలో భాగమే. పనులు చేపట్టడానికి అవసరమైన నిధుల సేకరణకు మాకు సరిపడా వనరులు ఉన్నాయి. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ)కు ఏటా టోల్‌గేట్ల ద్వారా రూ.10వేల కోట్ల ఆదాయం వస్తుంది. గత మూడేళ్ళలో రహదారుల నిర్మాణానికి బడ్జెట్‌లో కేటాయింపులు గణనీయంగా పెరిగాయి. 2018-19 బడ్జెట్‌లో కూడా జాతీయ రహదారులకు కేటాయింపులు రూ.25 వేల కోట్ల మేరకు పెరుగుతాయని ఆశిస్తున్నాను. బాండ్ల ద్వారా రూ.70 వేల కోట్లు సమీకరించేందుకు ప్రభుత్వం మాకు అనుమతి ఇచ్చింది. ప్రాజెక్టుల కోసం నిధుల సమీకరణకు మేము మరిన్ని బాండ్లు జారీ చేస్తాం. టోల్-ఆపరేట్-ట్రాన్స్ ఫర్ (టీవోటీ) విధానం కింద పూర్తయిన ప్రాజెక్టులను నిర్దిష్ట కాల పరిమితికి ప్రైవేటు కంపెనీలకు వేలం ద్వారా ఇస్తాం. వాళ్ళు మాకు ముందుగానే డబ్బులు చెల్లించి ఆ మొత్తాన్ని టోల్ ఫీజు ద్వారా వసూలు చేసుకుంటారు. వాళ్ళే రోడ్డు నిర్వహిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన టోల్ చార్జీలను వసూలు చేస్తారు. వందకు పైగా పూర్తయిన ప్రాజెక్టులను ఈ పద్ధతిలో వేలం వేయడం ద్వారా మేము లక్ష కోట్ల రూపాయల వరకు సంపాదించగలం.

**ప్ర: జాతీయ రహదారులపై ప్రైవేటు పెట్టుబడులు బాగా తగ్గిపోయాయి. మీ మంత్రిత్వ శాఖ, ఎన్‌హెచ్ఏఐలు ఈ పరిస్థితిని సరిదిద్దడానికి ఏమి చేస్తున్నాయి?**

**జ:** మేము దీని కోసం ఒక హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం)ను రూపొందించాం. ఇది ప్రైవేటు పెట్టుబడిదారుల నష్ట భయాన్ని (రిస్క్) తగ్గిస్తుంది. నేను ఇంతకుముందు చెప్పిన టీవోటీ ప్రాజెక్టులు ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు పొందుతాయి. అంతర్జాతీయ కంపెనీలు ఈ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తిగా ఉన్నాయి. పూర్తయిన ప్రాజెక్టులకు వచ్చే నెలలో మొదటివిడత వేలం నిర్వహించగలమన్న నమ్మకం నాకు ఉంది. ఈ విధానం ఎంతవరకు సాధ్యమవుతుందో మొదటి వేలంలో తెలిసిపోతుంది. మేము మరిన్ని ప్రాజెక్టులను వేలం వేసే కొద్దీ ప్రైవేటు పెట్టుబడుల ప్రవాహం కూడా పెరుగుతుంది. ఆ నిధులను మేము మరిన్ని కొత్త ప్రాజెక్టులు చేపట్టడానికి వినియోగిస్తాం.

**ప్ర: రానున్న కొన్ని సంవత్సరాలలో జాతీయ రహదారుల రంగంలో పెట్టుబడులు లేదా ఖర్చులు**



జీవితమనే యుద్ధరంగంలో ధైర్యంగా పోరాడే సైనికుని శక్తి, స్ఫూర్తి మనకిప్పుడు కావాలి. - స్వామి వివేకానంద

**ఏమేరకు ఉంటాయని మీ అంచనా?**

**జ:** కనీసం రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు ఉంటాయి. ముంబై–వదోదర ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టుకు రూ.44 వేల కోట్లు ఖర్చువుతాయి. పెద్ద ప్రాజెక్టులు ఇంకా అనేకం ఉన్నాయి.

**ప్ర: నౌకాయాన మంత్రిత్వ శాఖకు సంబంధించి మీ ప్రాధాన్యాలేమిటి?**

**జ:** జలరవాణాను ప్రోత్సహించడం మా ప్రధాన లక్ష్యం. సరకు, ప్రజా రవాణాను రోడ్డు, రైలు మార్గాల నుంచి జల మార్గాలకు మళ్ళించే అవకాశాలను పరిశీలిస్తున్నాం. జాతీయ జలమార్గం–1ని (గంగానదిలో హల్దియా నుంచి వారణాసి వరకు) ఏడాది పొడవునా జలరవాణాకు ఉపయోగించుకునేందుకు చేపట్టే పనులను పూర్తి చేసేందుకు బాగా కష్టపడుతున్నాం. ఈ ప్రాజెక్టుకు దాదాపు రూ.6,000 కోట్లు ఖర్చువుతుంది. ఇంకా అనేక పెద్ద ప్రాజెక్టులు ఉన్నాయి.

కుంభమేళ సమయంలో గంగానదిలో అలహాబాద్, వారణాసి మధ్య పడవలు తిరగడానికి వీలుగా నదీ ప్రవాహం కనీసం రెండు మీటర్ల లోతు ఉండేటట్లు చూసే ఒక ప్రాజక్టును పరిశీలిస్తున్నాం. పెద్ద సంఖ్యలో ప్రజా, సరకు రవాణాను జలమార్గాలకు మళ్ళించడం ద్వారా రోడ్లపై రద్దీ తగ్గుతుంది, కాలుష్యమూ తగ్గుతుంది. నౌకాయన మంత్రిత్వ శాఖ చేపట్టిన సాగరమాల కార్యక్రమం కింద రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులు ఓడరేవుల అభివృద్ధికి సమకూరే అవకాశం ఉంది.

**ప్ర: పనుల్లో జాప్యానికి వ్యవస్థ ఎంతవరకు కారణమంటారు?**

**జ:** ప్రతిరంగంలోనూ అవరోధాలు ఉంటాయి. ఉదాహరణకు, పార్కింగ్ సమస్య పరిష్కారానికి మేము ట్రాన్స్‌పోర్ట్ భవన్‌లో మల్టీ లెవల్ పార్కింగ్‌ను నిర్మించాం. దానికోసం వివిధ శాఖలు, విభాగాల నుంచి అనుమతులు సంపాందించడానికి మాకే ఏడాదిన్నర పట్టింది. ఇక సామాన్యుడి పరిస్థితి ఏమిటో ఊహించుకోవచ్చు.

**ప్ర: మిగతా విషయాలతో పోలిస్తే రోడ్డు భద్రత విషయంలో పురోగతి లేదు. దీనికి పరిష్కారం ఏమిటి?**

**జ:** రోడ్డు ప్రమాదాల్లో ఏటా లక్షన్నర మంది చనిపోతున్నారు, మరో ఐదు లక్షల మంది గాయపడుతున్నారు. ఇవి కేవలం గణాంకాలు కాదు, మనుషులు, వారి కుటుంబాలు. మనకు పకడ్బందీ చట్టం ఉండాలి, దాన్ని సరిగ్గా అమలు చేయాలి. అవసరమైన అన్ని నిబంధనలు చేర్చి మోటారు వాహనాల (సవరణ) చట్టాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టాం. ఇది ఆమోదం పొందిన తర్వాత ఆ దిశలో ఒక పెద్ద ముందడుగు వేసినట్టు అవుతుంది. కానీ ఏదేమైనా రాష్ట్రాలు, పోలీసులు నిష్పక్షపాతంగా, పక్కగా చట్టాలను అమలు చేయడం కీలకం. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినప్పుడల్లా పట్టుబడతామన్న భయం ఉంటే ప్రజల్లో మార్పు వస్తుంది. ■



జనవరి 26న బిజెపి వరంగల్ అర్బన్ జిల్లా కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



జనవరి 26న హైదరాబాద్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో బిజెపి నేతల గణతంత్ర దినోత్సవ వేడుకలు



జనవరి 26న హైదరాబాద్ రెడ్‌హిల్స్ డివిజన్‌లో బిజెపి నేతల గణతంత్ర దినోత్సవ వేడుకలు



జనవరి 26న వికారాబాద్ జిల్లా తాండూరులో బిజెపి నేతల గణతంత్ర దినోత్సవ వేడుకలు




# నారీ శక్తికి హద్దులు లేవు

**జనవరి 28న ఆకాశవాణిలో ప్రసారమైన 'మన్ కీ బాత్' (మనసులో మాట)లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ సందేశంలో ప్రధాని నారీ శక్తిని ప్రశంసించారు. పారదర్శకంగా పద్మ పురస్కార గ్రహీతల ఎంపిక తదితర అనేక అంశాలను స్పృశించారు. ప్రధాని ప్రసంగంలోని ముఖ్యాంశాలను చూద్దాం.**

☞ అతివలు అన్ని రంగాల్లో ముందంజ వేస్తూ మనదేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారు. ప్రాచీన కాలంలో మన మహిళల విజయాలు, సమాజంలో వారికి ఉన్న స్థానం యావత్ ప్రపంచాన్నీ ఆశ్చర్యానికి గురి చేసింది.

☞ మహిళలు ముందంజ వేయడమే కాకుండా వివిధ రంగాలకు నాయకత్వం వహిస్తున్నారు. నకారాత్మక మార్పులు తీసుకురావడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. కట్టుబాట్ల సంకెళ్లను తెంచుకుని మహిళలు అసాధారణ విజయాలను నమోదు చేస్తున్నారు. రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ సాహసోపేతంగా ఇటీవల సుఖోయ్-30 యుద్ధ విమానంలో ప్రయాణించారు.

☞ గణతంత్ర వేడుకల్లో బీఎస్ఎఫ్ మహిళా జవాన్లు ప్రదర్శించిన బైకుల విన్యాసం దేశ విదేశీ అతిథుల్ని సంభ్రమాశ్చర్యాలకు గురి చేసింది. వర్టికా జోషి నేతృత్వంలో మహిళా బృందం నౌకాదళం తరపున ప్రపంచ సాహసయాత్ర చేస్తోంది. సుఖోయ్ విమానాలనూ నడిపే పైలెట్లుగా ముగ్గురు మహిళలు శిక్షణ పొందారు. ఢిల్లీ నుంచి అమెరికాకు ఓ బోయింగ్ విమానాన్ని పూర్తిగా మహిళా సిబ్బందే నడుపుతున్నారు.

☞ మహిళా శక్తికి ఎలాంటి హద్దులూ లేవు. దివంగత వ్యోమగామి కల్పనాచావ్లా (ఫిబ్రవరి 1న ఆమె వర్ధంతి) చరిత్ర ఇందుకు మంచి ఉదాహరణ. ఆమె జీవితం లక్షలాది మందికి ప్రేరణనిచ్చింది.

☞ వ్యక్తులకు ఉన్న పేరు ప్రఖ్యాతుల్ని బట్టి కాకుండా వారు చేసిన పనినే ప్రామాణికంగా తీసుకుని ఈ ఏడాది పద్మ పురస్కార గ్రహీతల్ని ఎంపిక చేశాం. పెద్దపెద్ద నగరాల్లో నివాసం ఉండని, ప్రసార మాధ్యమాల్లో ఎక్కడా మచ్చుకైనా కనిపించని వారికే వీటిని ప్రదానం చేయబోతున్నాం. ఎలాంటి సిఫార్సులకూ ఆస్కారమివ్వలేదు. సాధించిన గుర్తింపునకు కాకుండా వారు చేసే పనికి ప్రాధాన్యం పెరుగుతోంది.

☞ పద్మ పురస్కారాల ప్రక్రియను ఆన్‌లైన్ చేయడం వల్ల పారదర్శకత సాధించగలిగాం. దీంతో మొత్తం పద్ధతే మారిపోయింది. ఒక్కసారి పురస్కార గ్రహీతల్ని చూస్తే అలాంటివారు సమాజంలో ఉండడం మనందరికీ గర్వకారణం అనిపిస్తుంది. అలాంటివారిని పాఠశాలలకు, కళాశాలలకు ఆహ్వానించాలి. వారి అనుభవాలను ఇతరులు తెలుసుకోవాలి... స్ఫూర్తిని పొందాలి.

☞ మూలికా ఔషధాలను తయారు చేసే కేరళ గిరిజన మహిళ లక్ష్మీ కుట్టి, సైన్స్ పట్ల జిజ్ఞాస పెంచడానికి పాటుపడుతున్న అరవింద్ గుప్తా ప్రశంసనీయులు. నిస్వార్థంగా పాటుపడుతున్న ఇలాంటివారిని గుర్తించడానికి సమాజం ప్రాధాన్యమివ్వాలి.

☞ భారతీయ నాగరికత ఎంతో బలమైనది. స్వీయ దిద్దుబాటుకు, రూపాంతరీకరణకు అవసరమైన సరళత దీనిలో ఉంది. రుగ్మతల నుంచి బయట పడేందుకు సమాజం ఎల్లప్పుడూ ప్రయత్నిస్తోంది.


☞ శాంతి, అహింసలకు మహాత్మా గాంధీ చూపిన మార్గం అన్ని కాలాల్లో అందరికీ వర్తిస్తుంది. సాధ్యమైనంత మేర ఆయన మార్గంలో నడవడమే అసలైన నివాళి.

☞ మార్కెట్ కంటే 50-90 శాతం తక్కువ ధరకు జన ఔషధి కేంద్రాల ద్వారా మందుల్ని సరఫరా చేయడం ద్వారా ఆరోగ్య రక్షణ రంగాన్ని మరింతగా అందుబాటులోకి తెస్తున్నాం. ప్రవాస భారతీయులు ఏ దేశంలో ఉన్నా అక్కడ కష్టపడి పనిచేయడంతో పాటు మాతృభూమితోనూ బలమైన బంధాన్ని కొనసాగిస్తున్నారు.

**-జనసందేశ్ ప్రతినిధి**



పొగిడితే మందహాసం చేసి, తిడితే మౌనం వహించువాడు ఉత్తముడు. - గాంధీ




# అడ్డం తిరిగిన 24గంటల ఉచిత విద్యుత్!

• ప్రవీణ్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్‌తో సీఎం కేసీఆర్ ఆశించిన రాజకీయ ప్రయోజనాలు నెరవేరేలా కనిపించడం లేదు. జనవరి 1న ఆర్భాటంగా కోట్లాది రూపాయల ప్రజాధనంతో మీడియాలో నిలువెత్తు ప్రకటనలు జారీచేసి మరీ ప్రారంభించిన ఈ పథకంపై రైతుల నుంచే వ్యతిరేకత వ్యక్తమవుతోంది. 24 గంటల విద్యుత్‌తో తన ప్రతిష్ఠ ఎంతో పెరుగుతుందనుకున్న కేసీఆర్ కలలు కల్లలయ్యాయి. రైతాంగంలో ప్రభుత్వం పట్ల ఉన్న అసంతృప్తి పోయి, వచ్చే ఎన్నికలలో మూకుమ్మడిగా టీఆర్‌ఎస్‌కే ఓట్లు వేస్తారన్న అంచనాలు తలకిందులయ్యాయి.

జనవరి 1న ప్రారంభించిన 24 గంటల ఉచిత్ విద్యుత్ సంబరాలు రెండు వారాలకు మించి మిగలలేదు. 24 గంటల విద్యుత్ వల్ల రైతులెవరూ సంతోషంగా లేరని, పైగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని వెల్లడవడంతో కేసీఆర్ దిగ్భ్రాంతికి లోనయ్యారు. దీంతో ఈ పథకంపై పునరాలోచనలో పడ్డారు. చివరికి దీనికి కొన్ని సవరణలు చేయక తప్పదనే నిర్ణయానికి వచ్చారు.

కొద్ది సంవత్సరాల క్రితం బోరుబావులేస్తే 100 నుండి 200 అడుగులలోనే నీరు లభ్యం అయ్యేది. కానీ ఇటీవల కాలంలో రైతులు 600 అడుగుల లోతు వరకు గొట్టపు బావులను తవ్వుతున్నారు. దీంతో సంపన్న రైతులు అధిక సామర్థ్యం గల మోటార్లను ఉపయోగించి లోతుగా ఉన్న నీటిని యథేచ్ఛగా తోడుకోవడం ప్రారంభించారు. 24 గంటలు ఉచిత విద్యుత్ లభించడంతో రైతులు రేయింబవళ్ళు మోటార్లతో నీటిని తోడుతున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లోని చిన్న రైతులకు అంతగా లోతుగా లేని తమ బావులలో నీరు అందక ఇబ్బందులకు గురవుతున్నారు. వచ్చే మార్చ్ వరకు ఈ విధంగా ఎడాపెడా నీటిని తోడేస్తూ ఉంటే భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. అప్పుడు రబీ పంటకు నీరు మిగలదని, పంటలను ఎండబెట్టుకోవాల్సిందే అని భయపడుతున్నారు. ఇప్పటికే పలు చోట్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నట్లు రైతులు వాపోతున్నారు. 24 గంటల విద్యుత్ తమకు వద్దని కొన్ని చోట్ల స్థానిక విద్యుత్ అధికారులు, సిబ్బందిపై రైతులు ఒత్తిడి తెస్తున్నారు.

బోర్లలో అడుగంటిన నీరు తిరిగి ఊరడానికి కొన్ని చోట్ల నాలుగైదు రోజులు పడుతోంది. దీంతో ఆగ్రహం చెందిన రైతులు కొన్ని చోట్ల విద్యుత్ సరఫరా వైరులపై దాడులు చేస్తున్నారు. వైర్లను ముక్కలు చేసి విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగిస్తున్నారు. ఈ పరిస్థితులు సహజంగానే విద్యుత్ ఉన్నతాధికారులకు ఆందోళన కలిగిస్తున్నాయి.


దీంతో కేసీఆర్ సైతం పునరాలోచనలో పడినట్లు తెలుస్తున్నది. 24 గంటల విద్యుత్ సరఫరాపై రైతుల నుండి అభిప్రాయలు సేకరించమని విద్యుత్ అధికారులను కేసీఆర్ ఆదేశించారు. విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులు రైతుల నుండి అభిప్రాయాలను సేకరించేందుకు సర్వే చేపడుతున్నారు. 24 గంటల పాటు విద్యుత్ సరఫరాను కొనసాగించాలా లేక గతంలో మాదిరిగా పగటి పూట 9 గంటలు మాత్రమే సరఫరా చేయాలా అనే అంశాలపై రైతుల అభిప్రాయాలను తెలుసుకోగోరు తున్నారు. 24 గంటల విద్యుత్ సరఫరాతో ఎదురయ్యే సమస్యలను రైతుల నుండి తెలుసుకొనే ప్రయత్నం చేస్తున్నారు.

రైతుల అభిప్రాయ సేకరణ పకడ్బందీగా జరిపేందుకు ఒక ప్రత్యేక నమూనాలో సర్వే ఫారంలను తయారు చేశారు. సర్వేలో అభిప్రాయలు తెలిపిన రైతుల పేరు, ఫోన్ నెంబర్, పొలం సర్వే నంబర్, మొత్తం విస్తీర్ణం, పండిస్తున్న పంటలు వంటి వివరాలు కూడా సేకరిస్తున్నారు. ఈ సర్వేలో అత్యధిక శాతం రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలను బట్టి ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొనే ఆలోచన చేస్తోంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో 24 గంటల విద్యుత్ సరఫరాపై చర్చ పెట్టి ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకొనే ప్రయత్నం చేయనున్నారు.

హడావుడిగా, ఆర్భాటంతో, రాజకీయ ప్రయోజనాలు ఆశించి 24 గంటల విద్యుత్ కార్యక్రమాన్ని అర్థాంతరంగా ప్రారంభించే బదులు ముందుగానే దాని ఆవశ్యకత గురించి సమాలోచనలు జరిపి, వివిధ వర్గాల అభిప్రాయలను తెలుసుకొనే ప్రయత్నం చేస్తే ప్రభుత్వానికి ఇటువంటి పరాభవం ఎదురై ఉండేది కాదు. ■



జనవరి 30న హన్మకొండ ఏకశిలా పార్క్‌లో ఫార్మా-డి విద్యార్థుల ధర్నాకు బిజెపి వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ సంఘీభావం తెలిపారు. విద్యార్థులకు మద్దతుగా రావుపద్మతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి కొలను సంతోష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మందాటి వినోద్, మోడెం రాజేష్ గౌడ్ తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.




# కేంద్ర నిధులపై టీఆర్ఎస్ దుష్ప్రచారం




ఏ.రాకేష్ రెడ్డి
బిజెపి తెలంగాణ అధికార ప్రతినిధి


ఈ మధ్య తెలంగాణ ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, టీఆర్ఎస్ లోక్‌సభా పక్షనేత జితేందర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి అందే నిధులు, ప్రోత్సాహం విషయంలో అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. బాధ్యతాయుతమైన హోదాలో ఉన్న టీఆర్ఎస్ నాయకులు ఈ విధంగా మాట్లాడడం సమంజసంగా లేదు.

2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి మొత్తం రూ.21,631 కోట్లు కేటాయించగా డిసెంబర్ 2017 నాటికే మొత్తం రూ.19,601 కోట్లు విడుదల చేసింది. వీటికి అదనంగా కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించి ఇప్పటికే రాష్ట్రానికి రూ.9,000 కోట్లు విడుదల చేసింది. ఉదాహరణకు, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకంలో భాగంగా రూ.73.2 కోట్లు కేటాయించగా రూ.69.2 కోట్లు విడుదల చేసింది. అంగన్‌వాడీలకు సంబంధించి రూ.272.53 కోట్లు కేటాయించగా ఇప్పటికే మొత్తం నిధులను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది.

మధ్యాహ్న భోజన పథకం కింద రూ.154 కోట్లు కేటాయించగా ఇప్పటికే కేటాయించిన మొత్తాన్ని రాష్ట్రానికి అందజేసింది. టెక్నాలజీ డెవలప్‌మెంట్ బోర్డు కోసం రూ.223 కోట్లు కేటాయించగా రూ.194 కోట్లు ఇప్పటికే విడుదల చేశారు. జాతీయ హైడ్రాలజీ ప్రాజెక్టుకు సంబంధించి రూ.16.57 కోట్లు కేటాయించగా ఇప్పటికే మొత్తం నిధులను విడుదల చేసింది. గిరిజన పరిశోధన కేంద్రానికి సంబంధించి రూ.261.5 కోట్లు కేటాయించగా రూ.256.8 కోట్లు విడుదల చేసింది. ఏడు రూర్బన్ క్లస్టర్స్ అభివృద్ధి కోసం రూ.662 కోట్లు మంజూరు చేసింది.

ప్రత్యేకంగా, మిషన్ భగీరథ కోసం రూ.3,900 కోట్లు, మిషన్ కాకతీయ కోసం రూ.677 కోట్లు విడుదల చేసింది. జాతీయ ఆరోగ్య పథకం కింద రాష్ట్రానికి ఈ ఏడాది ఇప్పటికే రూ.1,532.88 కోట్లు మంజూరు చేసింది. వెనకబడిన జిల్లాల అభివృద్ధి కోసం ప్రతీ సంవత్సరం మాదిరిగా ఈ ఏడాది కూడా రూ.450 కోట్లు అందించింది. 2022 నాటికి అందరికీ గృహాలు కార్యక్రమంలో భాగంగా వివిధ పథకాల కింద తెలంగాణకు మొత్తం 2,28,000 ఇండ్లు మంజూరు చేసి రూ.2,500 కోట్లు విడుదల చేసింది.

ఈ నాలుగు సంవత్సరాల్లో తెలంగాణ మొత్తం ఆదాయం రూ.3,56,375 కోట్లు. అందులో కేంద్రం నుండి పొందిన నిధులు రూ.1,58,000 కోట్లు. అంటే రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయిలో 45 పైసలు కేంద్రం నుండి అందినవే. ఇవి కాకుండా, వివిధ కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా మరో రూ.1,50,000 కోట్లు ఖర్చు చేసింది. అంటే మొత్తం ఈ నాలుగు సంవత్సరాల్లో తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 3 లక్షల కోట్లు ఖర్చు చేసింది.


**ఈ నాలుగు సంవత్సరాల్లో తెలంగాణ మొత్తం ఆదాయం రూ.3,56,375 కోట్లు. అందులో కేంద్రం నుండి పొందిన నిధులు రూ.1,58,000 కోట్లు. అంటే రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయిలో 45 పైసలు కేంద్రం నుండి అందినవే. ఇవి కాకుండా, వివిధ కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా మరో రూ.1,50,000 కోట్లు ఖర్చు చేసింది. అంటే మొత్తం ఈ నాలుగు సంవత్సరాల్లో తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 3 లక్షల కోట్లు ఖర్చు చేసింది.**


పలు కేంద్ర ప్రాయోజిత పథకాల్లో కేంద్రం వాటాను ఇప్పటికే రాష్ట్రానికి అందించినా రాష్ట్ర ప్రభుత్వ 40 శాతం వాటాను విడుదల చేయడం లేదు. వివిధ కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.2,200 కోట్లు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి. ఫలితంగా, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఆటంకం ఏర్పడుతోంది. దీంతో అవి నిర్వీర్యం అవుతున్నాయి.

అనేక పథకాలకు సంబంధించి కేంద్రం నుండి అందిన నిధుల వినియోగంపై టీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం యూటిలైజేషన్ సర్టిఫికెట్‌లను సైతం అందించడం లేదు. ఉదాహరణకు గత ఏడాది జాతీయ ఆరోగ్య పథకం కింద కేంద్రం అందించిన రూ.532.85 కోట్లు వినియోగించుకోకపోవడం వల్ల నిధులు మురిగిపోయాయి. యూటిలైజేషన్ సర్టిఫికెట్ అందించకుండా, ఇచ్చిన నిధులను ఖర్చు చేయకుండా కేంద్రంపై నిందలు మోపడం టీఆర్ఎస్ నేతలకు తగదు.

కేంద్రం అండ లేకపోతే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క అడుగు కూడా ముందుకు వేసే పరిస్థితి లేదు. అలాంటిది కేంద్రం తోడ్పాటు లేదని విమర్శించడం ఎంతవరకు సమంజసం? ఇక జీఎస్టీతో ఆదాయం తగ్గిందనడం పచ్చి అబద్ధం. ఒకవేళ ఆదాయం తగ్గితే తెలంగాణ 14 శాతానికి మించి వృద్ధి రేటును ఎలా నమోదు చేస్తుంది?

గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు కేంద్ర ఆర్థిక సంఘం ద్వారా అందే నిధులను రెట్టింపు చేయాలని కోరుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు ఎంత కేటాయించిందో స్పష్టం చేయాలి. గ్రామ పంచాయితీలకు కేంద్రం అందించే నిధులను సైతం పక్కదారి పట్టిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం నయా పైసా కూడా అందించకుండా కేంద్రంపై నిందలు వేయడం మానుకోవాలి. ■



పొగిడితే మందహాసం చేసి, తిడితే మౌనం వహించువాడు ఉత్తముడు. - గాంధీ

విశ్లేషణ



# టీఆర్ఎస్, కాంగ్రెస్‌లో ఓటమి భయం!

• కృష్ణ చైతన్య

వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ప్రజలు తమకే పట్టం కడతారని భ్రమల్లో ఉన్న టీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులలో ఇప్పుడు ఓటమి భయం పట్టుకున్నట్లు కనిపిస్తున్నది. ఈ మధ్య కాలంలో వారి నుంచి 'రాజకీయ సన్యాసం', 'మేము ఓడిపోతే' అనే మాటలు తరచుగా వినిపించడమే ఇందుకు నిదర్శనం. ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు తనయుడు కె.టి.రామారావు, మరోవైపు పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ కుమార్ రెడ్డి పరస్పర ఆరోపణల్లో ఇలాంటి ప్రతికూల మాటలు రావడం వారిలో నెలకొన్న ఆందోళనకు అద్దం పడుతుంది.

గ్రామీణ ప్రాంతాలలో టీఆర్ఎస్ ప్రభుత్వం పట్ల ప్రతికూలత ఉన్నట్లు ముఖ్యమంత్రి సంవత్సరం క్రితమే కనిపెట్టారు. అందుకే వారిని ప్రసన్నం చేసుకునేందుకు వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, పెట్టుబడుల కింద రూ.4,000 చొప్పున నగదు పంపిణీ లాంటి తాయిలాలు ప్రకటిస్తున్నారు. అయినా కేసీఆర్‌లో పంచాయతీ ఎన్నికలకు వెళ్లే ధైర్యం కనిపించడం లేదు. పరోక్ష ఎన్నికల ద్వారా అధికార, ఆర్థిక బలగాలను ఉపయోగించి తమ పార్టీ అభ్యర్థులే సర్పంచ్‌లుగా ఎన్నికయ్యేటట్లు చేసుకోవడానికి తంటాలు పడుతున్నారు. గతంలో టి.అంజయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పార్టీ రహితంగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించి, గెలుపొందిన వారంతా కాంగ్రెస్ వారే అని ప్రకటించినట్లు ఇప్పుడు కేసీఆర్ అటువంటి ఎత్తుగడ వేస్తున్నారు.


గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సంక్షోభం గావించడం, రుణమాఫీ పథకం పూర్తిగా అమలు కాకపోవడంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం చెప్తోన్న సాగునీటి పథకాలు చాలావరకు ప్రచారానికే పరిమితం అవుతున్నాయి. ఈ పథకాల అమలులో ప్రభుత్వంపై పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వస్తున్నాయి.

అటు కాంగ్రెస్‌లోనూ అంతర్గత కుమ్ములాటలు పతాకస్థాయికి చేరుకుంటున్నాయి. పార్టీలోని తమ ప్రత్యర్థులు కేసీఆర్‌తో చేతులు కలుపుతున్నారని బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ తేనీటి విందును బహిష్కరించాలన్న పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించి కొద్దిమంది నాయకులు వెళ్లడం గమనార్హం. టీడీపీ నుండి వచ్చిన రేవంత్ రెడ్డితో కలుపుకొని పోవడానికి సీనియర్ నాయకులు మీనమేషాలు లెక్కిస్తున్నారు.

ఇక ఎన్నికలలో గెలవడానికి తమ బలం సరిపోదని గ్రహించి పొత్తుకు వచ్చే వారెవరని కాంగ్రెస్ నాయకులు అన్వేషిస్తున్నారు. ఏదో విధంగా జగన్‌తో చేతులు కలిపేందుకు తహతహలాడుతున్నారు. మరోవైపు 28 పార్టీలు, ప్రజా సంఘాలతో సీపీఎం ఏర్పాటు చేసిన కూటమిలో చేరని సీపీఐ, తెలంగాణ టీడీపీతో అవగాహనకు విఫలయత్నం చేస్తున్నారు. ఇదేసమయంలో జేఏసీ నేత కోదండరాం రాజకీయ పార్టీ ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాలు సైతం కాంగ్రెస్ శిబిరంలో ఆందోళన కలిగిస్తున్నాయి.

తెలంగాణలో బిజెపి ప్రబలమైన రాజకీయ శక్తిగా ఎదుగుతున్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. బిజెపి ఎదుగుదలను కట్టడి చేయడం కోసం కాంగ్రెస్, వామపక్షాలు రహస్య అవగాహనకు వస్తున్నాయా అనే అనుమానాలు కలుగుతున్నాయి. దేశం అంతటా కాంగ్రెస్ కుంచించుకు పోతున్నది. మరి కొద్ది నెలల్లో కర్ణాటకలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అధికారం గల్లంతవడం ఖాయంగా కనిపిస్తోంది. మేఘాలయ, మిజోరాంలలో కూడా అధికారం కోల్పోతే ఇక కాంగ్రెస్ పరిపాలన పంజాబ్, పాండిచ్చేరిలకే పరిమితం కానుంది. అటువంటి పరిస్థితులలో తెలంగాణ ప్రజలు తమ పార్టీకి పట్టం గడతారనే భ్రమలు కాంగ్రెస్ నాయకులకు ఉన్నాయని అనుకోలేము.

సొంతంగా గెలిచే సామర్థ్యం తమ పార్టీకి లేదని గ్రహించిన కేసీఆర్.. పవన్ కళ్యాణ్, టీడీపీ వర్గాలతో అవగాహనకు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతమున్న ఎమ్మెల్యేలందరికీ సీట్లు ఇస్తామని చెప్తోన్నా... వారిలో సగం మందిని పైగా మార్చనిదే ఎన్నికలకు వెళ్లడం కష్టమని ఆయన సొంతంగా జరుపుకొంటున్న అంతర్గత సర్వేలు స్పష్టం చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే పార్టీలో భారీ ఎత్తున తిరుగుబాట్లను కొట్టిపారేయలేం. తమను తెలంగాణ ప్రజలు విశ్వసించడం లేదని సవాళ్లు ప్రతిసవాళ్లు విసురుకొంటున్న టీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు గ్రహించాలి. ■




ఫిబ్రవరి 1న నిరుద్యోగ సమస్యపై టీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో బీజేవైఎం రిలే నిరాహారదీక్షకు సంఘీభావం తెలిపిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్కా నర్సింహా రెడ్డి

అనుభవాలతో పండిన ముఖబింబం పవిత్రమైన స్థలంలోని ప్రమిదలా వెలుగుతుంది. - బైరన్

వర్తమానం



# అన్నదాత అవస్థలు కనపించవా..!?

రాష్ట్రంలో అన్నదాతలు అవస్థ పడుతున్నా టీఆర్ఎస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని బిజెపి శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్‌రావు ధ్వజమెత్తారు. భూమి దున్నే రైతన్నకు బువ్వ కరవైన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరి 28న మహబూబ్‌నగర్‌లో బిజెపి రైతు పోరుసభలో రాంచందర్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సభలో రాంచందర్ రావు ప్రసంగిస్తూ రాష్ట్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో రెండు నదులు పారుతున్నా తాగు, సాగునీటికి నోచుకోలేని దుస్థితి నెలకొందని అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేస్తామన్న సీఎం ఎన్నికల హామీ నీటిమీద రాతలయ్యాయని దుయ్యబట్టారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో రైతుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవటాన్ని బిజెపి ఖండిస్తోందన్నారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం నిధులిచ్చినా రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందన్నారు. అన్నదాతలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్న ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని విరుచుకుపడ్డారు.

బిజెపి రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇన్‌ఛార్జి ప్రేమ్‌రాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఓట్ల కోసమే ముస్లిం రిజర్వేషన్లు పెంచాలంటున్నారని దుయ్యబట్టారు. ప్రజా సమస్యలపై మాట్లాడకుండా రాజకీయ విలువలను దిగజార్చేలా ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి కొందరు ప్రజాప్రతినిధులపై వ్యక్తిగత దూషణలు చేయటం మంచి సంప్రదాయం కాదని హితవు పలికారు. రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్ మాట్లాడుతూ.. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతలను విస్మరించి వరద నీరు ఆధారంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ముందుకు తీసుకొచ్చారని విమర్శించారు. రైతులతో పాటు రేషన్ సరుకులు, ఆసరా పింఛన్లు, విద్యుత్తు, ఎరువుల సరఫరా తదితర పథకాల్లో 75 శాతం నిధులను కేంద్రం భరిస్తోందని, కాని సీఎం మాత్రం మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకోవటం సరికాదన్నారు.



రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే వందశాతం రైతు రుణమాఫీ చేస్తామని అన్నారు. కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు కేసీఆర్ హత్యలేనని ఆరోపించారు. బిజెపి జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి, నాయకులు రాములు, పద్మకొండయ్య, నింగిరెడ్డి, రతంగ్ పాండురెడ్డి, పడాకుల బాలరాజు, ఎగ్గని నర్సిములు, బురుజు రాజేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్దఎత్తున తరలిరావడంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఆటపాటల ద్వారా ఎండగట్టారు.

-జనసందేశ్ ప్రతినిధి



ఈ భూమ్మీద జన్మచేత ఎవరూ అధికులు కారు. బహిరింద్రియ నిగ్రహం కలవారే ఇతరులకన్నా అధికులు, ఉత్తములు. – శ్రీ జ్యోతిరావు పూలే




# ఎన్నికలను బట్టి మా ప్రణాళికలు ఉండవు!

• నాగార్జున

**కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ పదేళ్ళ పాలనతో ఈ మూడున్నరేళ్ళ పాలనను పోల్చి చూస్తే ఆర్థిక వ్యవస్థలో నిరాశా నిస్పృహల చీకట్లు వీడి కొత్త ఉత్సాహం, ఆశాభావం తొణికిసలాడుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టం చేశారు. ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు చేకూర్చడానికి, దీర్ఘకాలిక అభివృద్ధికి బాటలు వేయడానికి తాను చేపట్టిన చర్యలు వికటించి ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదన్న ప్రతిపక్షాల ఆరోపణలను ప్రధానమంత్రి తోసిపుచ్చారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరం) సదస్సుకు వెళ్లేముందు జనవరి 21న ఒక ఆంగ్ల టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మోదీ అనేక విషయాలు ప్రస్తావించారు. ప్రభుత్వ విధానాలు సరైన దారిలోనే ఉన్నాయని, ఆశించిన ఫలితాలనిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఏ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని విధాన నిర్ణయాలు తీసుకోవడం లేదని ఆయన వివరించారు. ఆ ఇంటర్వ్యూలోని ముఖ్యాంశాలు:**

**ప్ర: మీ మూడున్నరేళ్ళ పాలన గురించి ఏమనుకుంటున్నారు? ఏమి సాధించారు, ఇంకా సాధించాల్సింది ఏమి ఉంది?**

**జ:** నా పనిని నేను మదింపు చేసుకోవడం కంటే ప్రజలే ఆపని చేస్తే బాగుంటుంది. మన దేశంలో తరచుగా జరిగే వివిధ ఎన్నికలు అధికారంలో ఉన్న ప్రభుత్వం పనితీరుకు సూచికగా పరిగణిస్తారు. అలా ఎన్నికల ఫలితాలను గనుక మీరు పరిగణనలోకి తీసుకుంటే మేము డిస్టింక్షన్ (అత్యుత్తమ శ్రేణి) కంటే ఎక్కువ శ్రేణిలో పాసయినట్టే.

ఇక ప్రపంచ దేశాల దృక్కోణం నుంచి చూస్తే ఆర్థిక వృద్ధికి సంబంధించినంత వరకు ప్రపంచ దేశాలు భారత్‌ను పదేపదే ఒక ఉజ్జ్వల తారగా అభివర్ణిస్తున్నాయి. కాని పదేళ్ళ యుపీఏ పాలనతో మా మూడున్నరేళ్ళ పాలనను పోల్చి చూడాల్సిన అవసరం కచ్చితంగా ఉంది. అప్పుడు మాత్రమే ప్రజలు మార్పును గ్రహించగలుగుతారు. మేము ఏయే లక్ష్యాలతో మా పాలనను ప్రారంభించామో వాటిని అమలు చేస్తున్న విషయంలో నేను సంతృప్తిగా ఉన్నాను. మేము సరైన దారిలో, సరైన వేగంలోనే వెళ్తున్నాము. ప్రజలు కూడా సామాన్య ప్రజలు ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడానికి మేము శ్రమిస్తున్నామని నమ్ముతున్నారు. ఇది నాకు అంత్యంత సంతృప్తి ఇస్తుంది.

**ప్ర: స్థూల జాతెయోత్పత్తి వృద్ధిరేటు ఈ ఏడాది 6.5 శాతం వరకు ఉండొచ్చని ప్రభుత్వం అంచనా వేసింది. కానీ ప్రపంచ బ్యాంకు వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు వచ్చే ఆర్థిక సంవత్సరంలో అది 7.3 శాతం వరకు ఉండొచ్చని అంచనా వేశాయి. చాలామంది పరిస్థితి అధ్వాన్నంగా మారుతుందని అనేకమంది జోస్యాలు చెప్పిన నేపథ్యంలో ఈ స్థాయి వృద్ధికి దోహదం చేయగల అంశాలు ఏమిటి?**

**జ:** రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు ఇటువంటి నిరాశాపూరిత ప్రచారాలు చేస్తున్నారు. రాజకీయాల్లో ఎదుటివారిపై అభాండాలు వేయడం, ఆరోపణలు గుప్పించడం మామూలే. గోరంతలు కొండంతలు చేయడం కూడా పరిపాటే. కానీ గత మూడున్నరేళ్లుగా మేము నిష్కళంకమైన ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. ప్రభుత్వాన్ని ప్రమాదంలో పడేసే లేదా ప్రతిపక్షం తనకు అనుకూలంగా వాడుకునే పెద్ద సమస్యలేమీ ఇప్పుడు లేవు.

ఇక ఆర్థిక వృద్ధి విషయానికొస్తే 2013-14లో భారత్‌ను అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు 'సున్నితమైన ఐదు దేశాల' జాబితాలో పెట్టాయన్న సంగతి మీకు తెలుసు. కానీ మూడేళ్ళ స్వల్ప వ్యవధిలో భారత్ ఆ 'ఐదు సున్నిత ఆర్థిక వ్యవస్థల' జాబితా నుంచి బయటకు రావడమే కాకుండా అత్యద్భుత పనితీరును కనబరుస్తూ ఒక ఉజ్జ్వల తారగా అవతరించింది. ఇప్పుడు ప్రపంచ దేశాలు భారత్ వైపు ఆశాభావంతో చూస్తున్నాయి. మూడేళ్ళ సగటును మీరు గమనిస్తే మేము ద్రవ్యోల్బణాన్ని 10 శాతం నుంచి 3 శాతానికి తీసుకొచ్చాం. రెండోది, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 3,000 కోట్ల డాలర్ల నుంచి 6,200 కోట్లకు పెంచాం. ద్రవ్యలోటును 4.2 శాతం నుంచి 3.5 శాతానికి తగ్గించాం. అలాగే కరెంటు ఖాతా లోటును 4 శాతం నుంచి 1-2 శాతానికి దించాం.

**ప్ర: మీరు అధికారంలోకి వచ్చిన తరువాత సరళతర వ్యాపారం (ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్) సూచిలో భారత్ 30 స్థానాలు పైకి చేరింది. కాని జీవన సౌలభ్యం (ఈజ్ అఫ్ లివింగ్) గురించి కూడా చర్చ జరుగుతోంది. అదెప్పడు సాకారం అవుతుంది?**

ఒక రాజ్యంలో నివసించే ప్రజల భాషను తెలుసుకోకుండా, ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవడం సాధ్యం కాదు. – బార్కం

**జ:** మేము అధికారంలోకి వచ్చిన తరువాత సరళతర వ్యాపారంలో భారత్ స్థానాలు 30 కాదు, నిజానికి 42 స్థానాలు పైకి చేరింది. నా వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం వ్యాపార సౌలభ్యం చాలా మంచిదే కాని భారత్ లాంటి దేశానికి జీవన సౌలభ్యం ప్రధాన లక్ష్యం కావాలి. అందుకే నేను సామాన్య ప్రజల కష్టాలను తొలగించడంపైనే ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాను. ఇప్పుడున్న వ్యవస్థలో మనదేశంలో సామాన్యుడు ప్రతిదానికి ఎంతో కష్టపడాల్సి వస్తోంది. అలా కాకుండా వ్యవస్థ సామాన్యుల అవసరాలను ముందే గ్రహించి వాటిని తీర్చేటట్లు ఉండాలని నా అభిలాష.

**ప్ర: మీరు గబ్బర్‌సింగ్ టాక్స్ (జీఎస్టీ) విధించారని, నిరుద్యోగం ఉందని, కొత్త ఉద్యోగాల కల్పనా జరగడం లేదని, వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని, రైతులు చనిపోతున్నారని విమర్శలు ఉన్నాయి?**

**జ:** మేము 'ఒకే దేశం, ఒక పన్ను' లక్ష్య సాధనకు కృషి చేస్తున్నాం. వాస్తవానికి జీఎస్టీని ఎవరూ వ్యతిరేకించలేదు. సూత్రప్రాయంగా అందరూ దాన్నీ అంగీకరించారు. సత్ఫలితాలు ఇస్తున్న కొత్త వ్యవస్థ జీఎస్టీ. ఈ కొత్త విధానానికి పౌరులు అలవాటు పడేందుకు కొంత సమయం పడుతుందని నేను మొదటి నుంచీ చెబుతూనే ఉన్నాను. లోపాలను సరిదిద్దడం ద్వారా దీన్ని మనం మెరుగు పరచాలి. ఈ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి మనం ఐక్యంగా కృషి చేయాలి. దానికి ఆర్నెల్లు పట్టవచ్చు, ఎనిమిది నెలలు పట్టవచ్చు, ఏడాది లేదా రెండేళ్ళయినా పట్టవచ్చు. ప్రతి ఒక్కరూ దేశానికి దీర్ఘకాలంలో ఉపయోగపడే పని చేయాలి.



**ప్ర: మరి ఉద్యోగాలు, రైతుల సంగతేమిటి?**

**జ:** ఉద్యోగ కల్పన గురించి పెద్దఎత్తున అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. కేవలం 10 శాతం ఉద్యోగాలు మాత్రమే సంఘటితరంగంలో ఉంటాయని, మిగతా 90 శాతం ఉద్యోగాలు అసంఘటితరంగంలో ఉంటాయని అందరికీ తెలుసు. సంఘటిత రంగంలో ఉద్యోగ కల్పనకు సంబంధించి స్వతంత్ర సంస్థలు రూపొందించిన గణాంకాలను మీ ముందు ఉంచుతాను. ఉద్యోగుల భవిష్యనిధి దీనికి సరైన సూచిక. ఒక్క ఏడాదిలో 18-25 మధ్య వయస్సు ఉద్యోగుల కొత్త పీఎఫ్ ఖాతాలు 70 లక్షలు ప్రారంభమయ్యాయి. ఇవి కొత్త ఉద్యోగాలు కావా?

రోడ్ల నిర్మాణం రెట్టింపు అయ్యింది. ఎక్కువమందిని పనిలో పెట్టుకోకపోతే ఇది సాధ్యమవుతుందా? సగటున ఒకరోజు నిర్మించే రైలు మార్గాల పొడవు మేము అధికారంలోకి వచ్చాక రెట్టింపయ్యింది. అది కొత్త ఉద్యోగాలను కల్పించడం లేదా? విద్యుదీకరణ కూడా రెట్టింపయ్యింది. రేవుల నిర్మాణం కూడా వేగవంతంగా జరుగుతోంది. మా విధానాలన్నిటిలోనూ ఉద్యోగ కల్పన అంశం అంతర్గతంగా నిర్మితమై ఉంది. ముద్ర యోజన ఔత్సాహిక పారిశ్రామికులను, ఉద్యోగ కల్పనను ప్రోత్సహిస్తోంది.

**ప్ర: మీరు ప్రపంచంలో భారత్ ప్రతిష్ఠను పెంచాలని ప్రయత్నిస్తున్నారు. కాని కొందరు నాయకులు విదేశాలకు వెళ్లి అక్కడి ప్రవాస భారతీయులతో దేశంలో పరిస్థితులు బాగాలేవని చెబుతున్నారు. అటువంటి వారికి మీరేమి చెబుతారు?**

**జ:** ఈ రోజున భారతీయులు ఏదైనా విమానాశ్రయం లేదా మరే చోటు కైనా వెళ్లి తమ పాస్‌పోర్టును చూపిస్తున్నప్పుడు వారిలో ఒకరకమైన గర్వం కనిపిస్తుంది. ప్రతివాళ్ళూ చెప్పేది ఇదే. కాని ఎవరైనా వేరే దేశాలకు వెళ్లి భారత్ గురించి తక్కువగా మాట్లాడుతున్నారంటే అది వాళ్ళ తక్కువ స్థాయినే వెల్లడిస్తుంది తప్ప దేశ గౌరవానికేమీ భంగం కలగదు.

**ప్ర: మీరు దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేస్తామని ప్రకటించారు. ఆ విధంగానే కాంగ్రెస్ ఇప్పుడు కేవలం నాలుగు రాష్ట్రాలకే పరిమితమైపోయింది. అంటే 'కాంగ్రెస్ ముక్త భారత్' అనే మీ నినాదం సాకారం అవుతున్నదనే అనుకోవాలా?**

**జ:** నా నినాదం ప్రసిద్ధం అయిపోవచ్చుగాని రాజకీయాల హడావుడిలో ఆ నినాదం వెనక ఉన్న అసలు ఉద్దేశాన్ని వివరంగా ప్రజలకు చెప్పడం సాధ్యం కాలేదు. కాంగ్రెస్ మన దేశ రాజకీయాలకు మూలస్తంభంగా ఉంది. ఫలితంగా అది అన్ని పార్టీల సంస్కృతిపై అంతో ఇంతో ప్రభావం చూపింది. కాంగ్రెస్ విముక్త భారతం అంటే ఒక సంస్థగా మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సంస్కృతిని కూడా రూపుమాపడం నా ఉద్దేశం.

కులతత్వం, వారసత్వ రాజకీయాలు, అవినీతి, దోపిడీ, నమ్మక ద్రోహం, అధికారం మొత్తాన్ని తమ చేతుల్లోనే ఉంచుకోవడం... ఇవన్నీ కాంగ్రెస్ మూలస్తంభంగా ఉన్న భారత రాజకీయ సంస్కృతిలో భాగమైపోయాయి.

కనుక కాంగ్రెస్ విముక్త భారతం అంటే నా ఉద్దేశం ఎన్నికల ఫలితాలు కాదు. ఆ మాటకొస్తే కాంగ్రెస్ తనను తాను సైతం ఈ సంస్కృతి ప్రక్షాళనం చేసుకోవాల్సి ఉంది. కాంగ్రెస్ విముక్త భారతం అంటే నా ఉద్దేశం అదే.

**ప్ర: 'ముమ్మార్లు తలాక్' బిల్లు లోక్‌సభలో ఆమోదం పొంది, రాజ్యసభలో నిలిచిపోవడంపై మీ అసంతృప్తి ఎలా ఉంది?**

**జ:** రాజీవ్‌గాంధీ హయాంలో కాంగ్రెస్ చేసిన తప్పు (షాబానో కేసు) ఆ పార్టీకి గుణపాఠం నేర్పి ఉంటుందని భావించాను. కాంగ్రెస్ గాని, మరేపార్టీ గాని ఓటుబ్యాంకు రాజకీయాలను నమ్మే వారెవరైనా తిరోగమన మనస్తత్వాన్ని విడిచిపెట్టి స్త్రీ సాధికారీకరణ, వారి పట్ల గౌరవం ప్రదర్శించే దృష్టి నుంచి ఆలోచించాలి. ఈ బిల్లు రాజకీయ ఎత్తుగడ గాని, మరొకరిని ఇరుకున పెట్టే వ్యూహం గాని కాదు, ప్రతి ఒక్కరూ గౌరవంగా బతికేటట్టు చూడటానికి ఉద్దేశించిన బిల్లు.

**ప్ర: న్యాయమూర్తుల మధ్య విభేదాలు... ఇది ఇలా బయటకు రావలసిన విషయమేనని మీరు భావిస్తున్నారా?**

**జ:** నేను ఈ చర్చకు దూరంగా ఉండటం మంచిదని నా అభిప్రాయం. ప్రభుత్వం,

రాజకీయ పార్టీలు కూడా దూరంగా ఉంటే మంచిది. మన న్యాయ వ్యవస్థకు ఘనమైన చరిత్ర ఉంది. వాళ్ళంతా కూర్చుని తమ సమస్యలను చర్చించుకుని తామే పరిష్కరించుకునే సమర్థత వారికి ఉంది.

**ప్ర: రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు జరగాలన్న అభిప్రాయాన్ని మీరు తరచుగా వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఏకాభిప్రాయం ఎందుకు కొరవడింది?**

**జ:** ఒకేసారి ఎన్నికల గురించి మాట్లాడిన వాళ్ళలో నేను మొదటివాడిని కాదు. ప్రజాస్వామ్యం బాగా పరిణతి చెందిన దేశాల్లో భారత్ ఒకటి. 1967 ముందు లోక్‌సభ, శాసనసభలకు ఎన్నికలు ఏకకాలంలో జరిగేవి. ఎన్నికలప్పుడు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం, బురద జల్లుకోవడం, చర్చలు, వాదోపవాదాలు ప్రజాస్వామ్యంలో మామూలే.

హోలీ పండగనే తీసుకోండి. ఆ ఒక్క రోజు ఒకరిపై ఒకరు రంగులు జల్లు కుంటాం, బట్టలు పాడుచేసుకుంటాం, బురద కూడా జల్లి అవతలవారి బట్టలు చెడగొడతాం. అదంతా ఒక్క రోజుతో సరి. ఆ తర్వాత ఒళ్ళు, బట్టలూ కడిగేసుకుని ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటాం. ఎన్నికలు కూడా అలాగే ఉండాలి, బురద జల్లుకోవడం ఒక నియమిత కాలానికే పరిమితం కావాలి. అప్పుడు మిగతా అయిదేళ్ళు మనం పని చేయాలి. ఎన్నికలు సమీపించినప్పుడు రాజకీయ నాయకులు పెద్దఎత్తున ప్రజలకు వస్తువులు పంపిణీ చేయడంలో పోటీ పడుతున్నారు.

గుజరాత్ ఎన్నికల సమయంలో గుజరాత్ బడ్జెట్‌కు నాలుగు రెట్ల విలువైన వస్తువులను పంపిణీకి సిద్ధం చేశారని తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యాను. అదేగనుక లోక్‌సభ, శాసనసభ ఎన్నికలు ఒకేసారి జరిగితే దేశానికి ఎంతో ఖర్చు తప్పుతుంది, సమయం ఆదా అవుతుంది, లక్షల సంఖ్యలో భద్రతా దళాలను మోహరించాల్సిన ప్రయాస తప్పుతుంది.

**ప్ర: వ్యవసాయ రంగం గురించి మీ విమర్శకులకు ఏం చెబుతారు?**

**జ:** ఆ విమర్శల్లో అర్థం ఉంది. మేము దీన్ని పూర్తిగా ఖండించలేం. ఇది దేశం, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం అందరి బాధ్యత. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాల్సిన బాధ్యతా నాదే.



మేము చేపట్టిన కొన్ని చర్యలు రైతుల్లో విశ్వాసాన్ని కలిగించాయి. ఉదాహరణకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన సంక్షోభంలో ఉన్న రైతులకు కొత్త జీవితాన్నిచ్చే పథకం. ఇప్పుడు రైతులు కేవలం 2 శాతం ప్రీమియం చెల్లిస్తే చాలు, మిగతా 98 శాతం కేంద్రం, రాష్ట్రాలే చెల్లిస్తాయి.

రైతులకు ఇంకా కావలసినవి నీరు, విద్యుత్తు. దాదాపు 99 నీటిపారుదల పథకాలు రిజర్వాయర్లు సిద్ధమై ఉన్నాయి. కాని వాటిని కాల్వల ద్వారా పంట పొలాలకు అనుసంధానం చేయడం గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. మేము ఈ నీటిపారుదల పథకాలను చేపట్టి 40-50 వరకు పూర్తిచేశాం. మిగతా వాటిని కూడా చేపడతాం.

భూసార కార్డుల కార్యక్రమాన్ని చేపట్టి భూసార పరీక్షలు నిర్వహిస్తున్నాం. కోట్ల మంది రైతులకు భూసార కార్డులు అందజేశాం. అలాగే రైతులు యూరియా కోసం రాత్రి నుంచే వరుసలో నిలబడాల్సి వచ్చేది. నేను ఈ అంశాన్ని లోతుగా అధ్యయనం చేశాను. ఈ కొరతను అధిగమించడానికి కొత్త ఫ్యాక్టరీలు పెట్టాలంటే మూడునాలుగేళ్ళు పడుతుంది. అందుకని ప్రస్తుతం నడుస్తున్న ఫ్యాక్టరీల్లోనే లోపాలను సరిదిద్ది ఉత్పత్తిని 20లక్షలు పెంచాం. గతంలో మూసేసిన ఫ్యాక్టరీలను తిరిగి తెరిచే కార్యక్రమాన్ని చేపట్టాం. నేను తీసుకున్న మరో చర్య యూరియాకు వేపపూత పూయడం. దీనివల్ల రైతులకు ఉద్దేశించిన యూరియా పరిశ్రమలకు మళ్లడం నిలిచిపోయింది. ఇప్పుడు పొలాల్లో సోలార్ పంపు సెట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం.

రైతులు తమ ఉత్పత్తులకు అదనపు విలువ చేరిస్తే లాభం ఎక్కువ ఉంటుంది. అది జరిగితీరాలి. ఉదాహరణకు పచ్చి మామిడి కాయల కంటే పండిన మామిడి కాయలకు ధర ఎక్కువ. అలాగే పచ్చి మామిడి కాయలను పచ్చడి పెట్టి అమ్మితే ఇంకా ఎక్కువ ఆదాయం వస్తుంది. ఆ పచ్చడిని సరైన విధంగా ప్యాక్ చేస్తే మరింత ఎక్కువ ధర వస్తుంది. అదే ఏదైనా ప్రముఖ వ్యక్తి (సెలబ్రిటీ) ఆ ఉత్పత్తి బాగుందంటే దాని అమ్మకాలు ఇంకా పెరుగుతాయి. విలువ చేర్పులో రైతులకు శిక్షణ ఇవ్వాలి. గ్రామీణ, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపై కూడా దృష్టి కేంద్రీకరించాం. ఈ-నామ్ ద్వారా మేము దేశవ్యాప్తంగా 580 టోకు మార్కెట్లను అనుసంధానం చేశాం.

**ప్ర: మిగిలిన 18 నెలలకు మీ ప్రణాళికలు ఏమిటి?**

**జ:** మొట్టమొదటిది, నేను ఎన్నికల గడువుల ఆధారంగా ఎటువంటి ప్రణాళికలు తయారు చేసుకోను. నా గడువులన్నీ సామాన్యుడి కోసం మనం ఏమి చేయాలన్నదానిపైనే ఆధారపడి ఉంటాయి. ఆయా లక్ష్యాలకు నేను ఒక గడువు నిర్దేశించుకుంటాను. దీనికి తాజా ఉదాహరణ నేను ఇటీవల ప్రవేశ పెట్టిన సౌభాగ్య యోజన. దేశంలో దాదాపు 25 కోట్ల కుటుంబాలు ఉన్నాయి. వీటిలో దాదాపు 4 కోట్ల కుటుంబాలు ఇంకా చీకటిలోనే మగ్గుతున్నాయి. ఈ నాలుగు కోట్ల కుటుంబాలకు విద్యుత్ వెలుగులు చేరాలని నేను భావిస్తున్నాను. ఇంట్లో విద్యుత్ దీపం వెలిగితే పిల్లలు చదువుకుంటారు, వారి జీవితాల్లో వెలుగు వస్తుంది. ఏడాది కాలంలో దేశంలోని ప్రతి ఒక్క బడి, కళాశాలలో మరుగుదొడ్డి ఉంటుందని నేను చెప్పాను. దాన్ని సాధించాం. నేను అమలు చేయగలమని నమ్మకం ఉన్న పథకాలనే ఎంచుకుంటాను. వాటి అమలును గమనిస్తూ, ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ ఉంటాను. ■

# టీఆర్ఎస్ ఎమ్మెల్యేలపైనా వేటు వేయాలి!

రాజ్యాంగ విరుద్ధంగా లాభదాయక పదవులు అనుభవిస్తోన్న 20 మంది ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలపై వేటు పడినట్టే తెలంగాణలోనూ సీఎం కేసీఆర్ రాజ్యాంగ విరుద్ధంగా పార్లమెంటరీ సెక్రటరీలుగా నియమించిన ఆరుగురు ఎమ్మెల్యేలపైనా వేటు వేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ డిమాండ్ చేశారు. పార్లమెంటరీ సెక్రటరీలుగా నియమించిన ఆరుగురు ఎమ్మెల్యేలను బర్తరఫ్ చేసి సీఎం తన నైతికతను నిరూపించుకోవాలని సవాల్ విసిరారు.

జనవరి 22న హన్మకొండలో జరిగిన మేడారం జాతర గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో లక్ష్మణ్ పాల్గొని ప్రసంగించారు. వరంగల్ పట్టణం భద్రకాళీ ఆలయం, వేయిస్తంభాల గుడి మొదలగు వాటిని ఆధునీకరిస్తామని చెప్పిన టీఆర్ఎస్ ప్రభుత్వం ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. స్మార్ట్ సిటీ కింద వరంగల్‌కు కేంద్ర ప్రభుత్వం వందల కోట్లు మంజూరు చేసిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని విమర్శించారు.

ఎంబీసీల కోసం వేయి కోట్లు కేటాయించిన టీఆర్ఎస్ ప్రభుత్వం అందులో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని దుయ్యబట్టారు. ప్రతి అంశంలో ఆర్భాట ప్రకటనలు చేస్తూ తప్పుదోవ




పట్టిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదన్నారు.

తెలంగాణ ఏర్పడితే దళిత ముఖ్యమంత్రి అని చెప్పిన కేసీఆర్ ఉన్న ఉపముఖ్యమంత్రిని కూడా తొలగించారన్నారు. సామాజిక అభివృద్ధి కోసం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణను అరెస్ట్ చేసి అణచివేతకు పాల్పడటం దారుణమని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ పట్ల భ్రమలు తొలగిపోయాయని, అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయిన కాంగ్రెస్‌ను ప్రజలు విశ్వసించడం లేదని డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా రాష్ట్రంలో బిజెపిని ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మునిగిపోతున్న నావ అని అభివర్ణించారు.

ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చింతా సాంబమూర్తి, గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ, రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చందా లింగయ్య దొర, కుంజ సత్యవతి, ఎడ్ల అశోక్ రెడ్డి, డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, పాపయ్య, సీతయ్య, గుండ్రాతి యాదగిరి, కొలను సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**–జనసందేశ్ ప్రతినిధి**

# పొత్తుల ప్రసక్తే లేదు

తెలంగాణలో పొత్తుల ప్రసక్తే లేదని బిజెపి జాతీయాధ్యక్షుడు అమిత్ షా తేల్చి చెప్పారు. టీఆర్ఎస్‌తో బిజెపి పొత్తు పెట్టుకుంటుందనే ఊహాగానాలను కొట్టిపారేశారు. ఫిబ్రవరి 1న ఢిల్లీలో రాష్ట్ర బిజెపి నేతలతో సమావేశమైన అమిత్ షా.. "మజ్లిస్ పార్టీతో దోస్తానా చేసేవాళ్లతో మనం ఎలా కలిసి వెళ్తాం? ఒంటరిగానే బరిలోకి దిగుదాం. అందుకు తగ్గట్టుగా పోరాడండి.." అని దిశానిర్దేశం చేశారు. "తెలంగాణలో పార్టీ పరిస్థితి చాలా బావుంది. నేను చేయించిన అంతర్గత సర్వేలో మంచి స్పందన వచ్చింది. కాంగ్రెస్ కంటే మెరుగ్గా ఉన్నాం. మరింత విజృంభించి పనిచేయండి. ఈ నెలలోనే మూడు రోజుల పర్యటనకు వస్తా" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పార్టీ పరిస్థితి, రాజకీయ సమీకరణలు, పొత్తులు, అసెంబ్లీ సీట్లు వంటి అంశాలపై అమిత్ షా రెండు గంటల పాటు సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఏ పార్టీతోనూ పొత్తులుండవన్న బిజెపి జాతీయాధ్యక్షుడు అధికారమే లక్ష్యంగా పనిచేయాలని, 119 అసెంబ్లీ, 17 పార్లమెంటు స్థానాలకు సిద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు. బూత్‌స్థాయిలో కమిటీల నిర్మాణం వేగంగా జరుగుతుందని, మిగిలిన వాటినీ త్వరగా పూర్తిచేసి, పేజీ స్థాయిలో ప్రముఖ్‌లను నియమించాలని సూచించారు. దక్షిణాదిన కర్ణాటక తర్వాత, తెలంగాణలోనే అధికారం చేజిక్కించుకునే అవకాశాలు ఎక్కువ ఉన్నాయన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్, జాతీయ ప్రధాన కార్యదర్శులు పి.మురళీ ధరరావు, రాంమాధవ్, కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ, శాసనసభా పక్షనేత జి.కిషన్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యుడు పేరాల చంద్రశేఖర్ రావు, రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి మంత్రి శ్రీనివాసులు తదితరులు అమిత్ షాతో సమావేశమైన వారిలో ఉన్నారు.

**–జనసందేశ్ ప్రతినిధి**



కిరీటాన్ని ధరించే శిరస్సు సుఖానికి దూరమవుతుంది. – షేక్స్పియర్